## సిర్గాపూర్‌లో దంచి కొట్టిన వాన


వర్షం కురుస్తున్న దృశ్యం

**సిర్గాపూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గురువారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం కురిసింది. రోడ్లపై వర్షం నీరు నిల్చోవంతో ప్రయాణిం చేందుకు ప్రజల పాట్లు పడాల్సి వచ్చింది. అకాలవర్షంతో ప్రజలు, రైతులు ఇబ్బందు లకు గురికావాల్సి వచ్చింది. సాగులో ఉన్న పంటలకు వర్షం తో దెబ్బతినడంతో రైతులు పరిస్థితి దయనీయంగా మారింది.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## ఈవిఎం గోదాంను పరిశీలించిన కలెక్టర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లా కలెక్టరేట్‌లో గల ఈవిఎం గోదాంను జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నెలవారీ పరిశీలనలో భాగంగా గోదాం చుటూన్న కలియ తిరిగారు. లాగ్ బుక్ చెక్ చేసి విజిటర్స్ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఎలక్షన్ కమిషన్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం చుట్టు సిసి కెమెరాల పనితీరు, పోలీసు అధికారులు24/7 గట్టి బందోబస్తు ఏర్పాటు అలాగే రెవెన్యూ అధికారులు తరుచు గోదాం పరిసర ప్రాంతాన్ని పర్యవేక్షణ చేయాలని సూచించారు.


ఈవిఎం గోదాంను పరిశీలిస్తున్న కలెక్టర్


రైతులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి

**మద్దూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నరసాయ పల్లి గ్రామంలో గురువారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షం మూలంగా రైతులు ఇబ్బందులు పడకుండా టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలన్నారు. సన్నవడ్లను దళారులకు అమ్ముకోకుండా రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకునేలా చూడాలన్నారు. సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు ప్రభుత్వం రూ.500 బోనస్ అదనంగా చెల్లిస్తుందన్నారు. ధాన్యం తూకంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. తాలుతీసే యంత్రంలో క్లీనింగ్ చేశాకే లోడ్ చేయాలన్నారు.కొనుగోలు కేంద్రంలో గన్ని బ్యాగులు,సుతిల్ దారాలు,వేయింగ్ మిషన్స్,వేసవికాలం దృష్ట్యా తాగునీటి వసతి ఇతర అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. అకాల వర్షం వడగండ్ల వాన వలన నష్టపోయిన పంటల ప్రాథమిక వివరాలను అందజేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఆయన వెంట హుస్నాబాద్ డిఆర్‌డిఏ పిడి జయదేవ్ అర్య, ఎంపిడిఓ, కార్యదర్శి తదితరులు ఉన్నారు.

## అక్రమ నిర్మాణాల కూల్చివేత


అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న దృశ్యం

**అమీన్‌పూర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన ఇళ్లను కూల్చివేసిన రెవెన్యూ అధికారులు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన ఇళ్లను తాహశీల్దార్ వెంకటస్వామి ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు, మున్సిపల్ సిబ్బంది సంయుక్తంగా 993 అక్రమ నిర్మాణాలను జేసీబీ సహాయంతో కూల్చివేయడం జరిగింది. ప్రభుత్వ భూములను కబ్జా చేసినా, అక్రమ నిర్మాణాలను చేపట్టినా ఉపేక్షించేది లేదని తాహశీల్దార్ వెంకటస్వామి తెలిపారు. అక్రమ నిర్మాణాలు చేపట్టినా, ప్రభుత్వ భూములను కబ్జా చేసినా అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## గాలి దుమారంతో విద్యుత్‌కు అంతరాయం

### విరిగిపడిన కటౌట్లు


ఆటోపై విరిగిపడిన కటౌట్

**హత్నూర, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** గురువారం సాయంత్రం వీచిన గాలి దుమారం, వర్షం హత్నూర మండలంలో తీవ్ర అంతరాయాన్ని సృష్టించింది. కొన్ని గ్రామాల్లో చెట్లు విరిగిపడ్డాయి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది ఇళ్ల రేకులు ఎగిరిపోయాయి. సునీతలక్ష్మారెడ్డి పుట్టినరోజు సందర్భంగా దౌల్తాబాద్‌లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, కటౌట్లు విరిగిపడ్డాయి. బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ఆటోలపై పడటంతో ఆటోలో ఉన్న ప్రయాణికులు, డ్రైవర్లు పరుగులు తీశారు. ఎవరికి గాయాలు కాకపోయినాప్పటికీ ఆందోళనకు గురి అయ్యారు. కొన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో విద్యుత్ సిబ్బంది విద్యుత్ పునరుద్ధరణలో నిమగ్నమయ్యారు.

## ఆశవర్కర్లకు రెస్ట్ రూం కేటాయించాలంటూ మాతా, శిశు సంక్షేమ ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ధర్నా

**మెదక్ అర్బన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** పట్టణంలోని మాతా, శిశు సంక్షేమ ఆసుపత్రిలో ఆశవర్కర్లకు రెస్టు రూంను కేటాయించాలని, డాక్టర్స్, సిస్టర్స్, హోంగార్డ్స్‌ల వేధింపులు ఆపాలని, డెలివరీ సమయంలో ఆశా వర్కర్లకు భోజన సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం మాతా, శిశు సంక్షేమ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నాలుగు గంటల పాటు బైఠాయించి ధర్నా నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటిండెంట్ కిరణ్‌కు వినతిపత్రం అందజేశారు. సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ సందర్భంగా ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు, సీఐటీయూ జిల్లా కోశాధికారి కడారి నర్సమ్మ మాట్లాడుతూ.. మాతా, శిశు సంక్షేమ ఆసుపత్రికి గర్భిణీలు, బాలింతలను ఆరోగ్య తనిఖీలకు, డెలివరీలకు గ్రామాల నుండి ఆశ వర్కర్స్ తీసుకొస్తారని, ఆ సమయంలో రెండు రోజుల నుండి నాలుగు రోజుల నాలుగు రోజుల పాటు హాస్పిటల్‌లోనే డెలివరీ కాకపోవడంతో ఆశాలు ఉండాల్సి వస్తుందన్నారు. హాస్పిటల్‌లో ఉన్న డాక్టర్స్, సిస్టర్స్, హోంగార్డ్స్ బాలింతలు, గర్భిణీల ముందే ఆశాలపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆమె మండిపడ్డారు. పేషెంట్ల దగ్గరికి వెళ్లడానికి సెక్యూరిటీగార్డ్స్ లోపలికి వెళ్లనీయడం లేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంసిహెచ్‌లో ఆశలకు రెస్టు రూమ్ ఇచ్చినప్పటికీ శానిటైజర్స్ వర్కర్స్ ఆసుపత్రివారే వాడుకుంటున్నారన్నారు. కేసు డెలివరీ ఆసుపత్రి వద్ద రెండు మూడు రోజులు హాస్పిటల్లో ఉండాల్సి వచ్చినప్పటికీ ఆశాలను హాస్పిటల్ లోపల హోంగార్డ్స్, హాస్పిటల్ డాక్టర్లు, సిస్టర్లు హాస్పిటల్ లోపల పడుకొనివ్వడం లేదని, బయటే పడుకోవాల్సి వస్తుందని ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఆశాలకు డెలివరీ సమయంలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని, రెస్ట్ రూమ్‌ను కేటాయించారు కానీ ఆచరణలో మాత్రం వాటిని ఆశాలను వాడుకొనివ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు టౌన్ నాయకులు సంతోష్, ఆశ జిల్లా శ్యామల, రాణి అనసూయ, రుణుక, యూనియన్ కోశాధికారి స్వప్న , పెంటమ్మ, దుర్గ, సావిత్రి, గోపమ్మ, దివ్య, ఆశ జిల్లా నాయకులు, భాగ్యమ్మ, నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గెలుపునకు కార్యకర్తలు కృషిచేయాలి

**రూ.15 కోట్లతో జేఎన్టీయూలో సైన్స్ సెంటర్**
**యూనివర్సిటీగా సుల్తాన్‌పూర్ జేఎన్టీయూ**
**వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్**


ఆత్మ కమిటీ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం

**చౌటకూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటానని వైద్య ఆరోగ్య, శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి సి.దామోర్ రాజ నర్సింహా అన్నారు. సంగారెడ్డి జిల్లా చౌటకూరు మండలంలోని సుల్తాన్‌పూర్‌లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో గురువారం జోగిపేట డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ తిమ్మారెడ్డి మల్లారెడ్డితో పాటు 23 మంది సభ్యులు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి మంత్రి దామోదర్, జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ ముఖ్య అతిథులుగా హాజరై చైర్మన్, సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి దామోదర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి దార్శనితక కలిగి ఉంటుందని, అవకాశాలను అనుసరించి పదవులను అందరు అనుభవించాలన్నారు. జిల్లాలో 6 ఆత్మ కమిటీలు ఉండగా ఇప్పటికే 4 కమిటీలను నియమించామన్నారు. వార్డు సభ్యులు మొదలుకుని సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటిసి, జడ్పీ చైర్మన్, డిసిసిబి, డిసిఎంఎస్ తదితర పదవులను కాంగ్రెస్ కైవశం చేసుకునేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. బిఆర్ఎస్ పాలనలో సింగూరు కాల్వలను పట్టించుకోలేదని, కాంగ్రెస్ వచ్చాక 169.30 కోట్లతో కాల్వలను ఆధునకరిస్తున్నామన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్‌కల్లా సీసీ లైనింగ్ పనులు పూర్తవుతాయన్నారు. గత ఏడాది ఖరీఫ్,యాసంగి సీజన్లలో క్రాప్ హాలిడే ప్రకటించి కాలువ పనులు చేపడుతున్నామన్నామని గుర్తుచేశారు. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సాహించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. మెజార్టీ రైతులకు రుణమాఫీ అయిందని గుర్తు చేశారు. సుల్తాన్‌పూర్ జేఎన్టీయూలో 15 కోట్లతో సైన్స్ సెంటర్‌ను, అందోల్‌లో ఫార్మసీ కళాశాల, పీజి కళాశాల, ట్రామా సెంటర్‌ను నిర్మిస్తున్నామని మంత్రి వెల్లడించారు. సుల్తాన్‌పూర్‌లో కేజీబీవి, పోలీసు ఠాణా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మిస్తున్నామన్నారు. కొత్త అంబులెన్స్‌ను మంజూచే చేయించినట్లు పేర్కొన్నారు. వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఆత్మ కమిటీ పనిచేయాలని సూచించారు. వనరులను సమకూర్చుకుని రైతులకు ఉత్తమ సేవలందించి మార్గ దర్శకులుగా నిలువాలన్నారు. సమావేశంలో జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవల రాజిరెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్, ఆర్డీఓ పాండు, మెదక్, సంగారెడ్డి జిల్లాల గ్రంథాయల సంస్థల చైర్మన్‌లు సుహాసినిరెడ్డి, అంజయ్య, కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గారెడ్డి, జోగిపేట ఏఎంసి చైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి, నాయకులు రామచంద్రారెడ్డి, ఈశ్వర్‌గౌడ్, రాజశేఖర్, లక్ష్మణ్, గోవర్ధన్, లక్ష్మారెడ్డి, రాములు, శ్రీహరి, సురేందర్‌గౌడ్, దేవదాస్, శ్రీనివాస్‌రెడ్డి, రామాగౌడ్, కైసర్, రమేష్, అందోల్ కృష్ణ, సరాఫ్ పల్లి రామచంద్రారెడ్డి, ఉసిక రాంరెడ్డి, బాలగొండ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వం : ఎమ్మెల్సీ

**సంగారెడ్డి టౌన్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీని బ్రిటిష్ జాతీయుడు ఏర్పాటు చేసిందని, క్యాన్సర్ కరోనా కలిపితే కాంగ్రెస్ పార్టీ అని పట్టభద్రులు ఎమ్మెల్సీ సి అంజిరెడ్డి అన్నారు. గురువారం సంగారెడ్డి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు తమ చరిత్రను మరిచి బిజెపిపై విమర్శలుచేయడం దురదృష్టకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాహుల్ గాంధీ, సోనియాగాంధీలను మెప్పించడానికే దేశం మొత్తం తిరుగుతున్నాడని, ప్రజల మద్దతుమాత్రం అందుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే ప్రజలు నుంచి విశ్వాసాన్ని ప్రభుత్వం కోల్పోయిందని చమత్కరించారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో సిటింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని కోల్పోవడమే ఇందుకు ఉదహరించారు. హైదరాబాద్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థిని బరిలోదింపలేని దీనస్థితికి కాంగ్రెస్ దిగజరిందన్నారు. ఉపాధి రంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2004-14లో 209 కోట్లు కల్పిస్తే బిజెపి ప్రభుత్వం 2014-24లో 18 కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు.

**భవిష్యత్తు బిజెపితే...**

దశాబ్ద కాలంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని గుర్తించారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు బిజెపికి మద్దతు ప్రకటించడం తథ్యమని చెప్పారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు సి గోదావరి అంజిరెడ్డి, నాయకులు దేశ్‌పాండే, రాజశేఖర్‌రెడ్డి, వెంకట నరసింగారెడ్డి, మల్లికార్జున్ పాటిల్, మీనాగౌడ్, ప్రవీణ్, విజయ్‌కుమార్, మల్లేష్, ద్వారకారవి పాల్గొన్నారు.

## వివాదాస్పద భూముల సమస్యలు పరిష్కారం చేయాలి

**మెదక్ అర్బన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పార్ట్ బి, రెవెన్యూ, ఫారెస్ట్ వివాదాస్పద భూముల సమస్యలకు పరిష్కార మార్గం అనే అంశంపై గురువారం జిల్లా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీ నరసయ్య, కార్యదర్శి మల్లేశం మాట్లాడుతూ జిల్లాలో భూ సమస్యల కోసం జిల్లా వ్యాప్త పోరాటం నిర్వాహణకు ప్రణాళిక రూపొందిస్తామని అన్నారు. జిల్లాలో పార్ట్ బిలో ఉన్న భూములు ప్రభుత్వ లెక్కల ప్రకారం 13 వేల ఎకరాలు ఉన్నాయని అన్నారు. ఫారెస్ట్, రెవెన్యూ వివాదాస్పద భూములు ప్రభుత్వ అధికారుల లెక్కల ప్రకారం 17,940 ఎకరాల భూములు ఉన్నాయని అన్నారు. ఈ భూములన్ని ఎస్సీ, ఎస్టీ, పేదల భూములని అన్నారు. ఈ ప్రభుత్వానికి పేదల భూముల పట్ల చిత్తశుద్ధి లేకనే ధరణి రద్దుచేసి భూమాత పేరుతో భూ సమస్యలను పరిష్కరించడంలో కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లా రెవెన్యూ యంత్రాంగం కళ్లెదుట ప్రజలు ప్రాణాలు తీసుకుంటామని మొత్తుకున్నా, ప్రాణాలు తీసుకోవడానికి సిద్ధపడ్డ రెవెన్యూ యంత్రాంగం చూసుకుంటా ప్రేక్షక పాత్ర వహిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఐలయ్య, యాదగిరి, పోచమ్మ, దుర్గయ్య, టోక్యో, బద్రినాయక్, మరియమ్మ, దాసు పాల్గొన్నారు.


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఆవుల రాజిరెడ్డి

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర

**కొల్చారం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సంగాయిపేట గ్రామంలో గురువారం నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాద యాత్రలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆవుల రాజిరెడ్డి పాల్గొని ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి, అక్కడి నుండి నుండి రంగంపేట వరకు నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ పరిరక్షణపై దృఢ నిబద్ధతను మరోసారి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి, కొల్చారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్, యెల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, మరెల్లి అనిల్, శివప్పగారి శ్రీశైలం, శేఖర్ వెంకట్ గౌడ్, మహేశ్వర్ రెడ్డి, బండి సుజాత రమేష్, రవీందర్ గౌడ్, భూమయ్య, ఆశన్నగారి శ్రీశైలం, అల్లుమల్లారెడ్డి, దర్జీ రాజు, ఆగంగౌడ్, అక్రమ్, బండి రమేష్, నెల్లి రాజు, నాగయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్టకు ప్రారంభ పూజ

**గజ్వేల్, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞాపూర్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో గురువారం ప్రారంభోత్సవ పూజ, అమ్మవారి కళ్యాణ పత్రికను రాసుకున్నారు. మే 1వ తేదీనుండి 6వ తేదీ వరకు ప్రతిష్టా మహోత్సవాలు ఘనంగా నిర్వహించుటకు చేయవలసిన కార్యక్రమాల గురించి చర్చించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మామిడి నర్సయ్య గౌడ్, కొలిశాల శ్రీనివాస్‌గౌడ్, మారగొని మల్లేశంగౌడ్, బూసన్నగారి రామకృష్ణాగౌడ్, చక్కిళ్ల శ్రీనివాస్‌గౌడ్, రమేష్‌గౌడ్, హరికృష్ణగౌడ్, మామిడి సురేష్‌గౌడ్, నరేష్‌గౌడ్, వెంకటయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, ఉపేందర్‌గౌడ్, ఉప్పలయ్యగౌడ్, రవిగౌడ్, రాజుగౌడ్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మీ-సేవను తనిఖీ చేసిన తహసీల్దార్

**కొండాపూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో మీ-సేవ కేంద్రాన్ని గురువార తహసీల్దార్ అశోక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అశోక్ మాట్లాడుతూ మీ సేవా కేంద్రానికి పనుల నమిత్తం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా కేంద్రం నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చిన ధరఖాస్తులను వెనువెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఏ సర్టిఫికెట్‌కు ఏఏ పత్రాలు కావాలో మీ సేవా కేంద్రాల్లో బ్యానర్‌లు ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు.


నష్టపోయిన కూరగాయల తోట

## జిల్లాలో కురిసిన వడగళ్ల వాన

### 9149 ఎకరాలలో వరి. మొక్కజొన్న, మామిడి, కూరగాయల తోటలకు తీరని నష్టం.. ఆందోళనలో రైతులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లాలో గురువారం తెల్లవారు జామున ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కురిసిన వడగళ్ల వానతో వరి, మొక్కజొన్న పంటలతో పాటు మామిడి, బొప్పాయి, కూరగాయల తోటలకు తీరని నష్టం వాటిల్లింది. ఆరుగాలం కష్టపడి పంచిన పంటలు, తోటలు చేతికందే సమయంలో నేలపాలు కావడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని కొండపాక, మద్దూరు, చేర్యాల, చిన్నకోడూరు, నారాయణరావుపేట,నంగునూర్, బెజ్జంకి, దౌల్తాబాద్, సిద్దిపేట అర్బన్ మండలాలలోని 31 గ్రామాలలో వరి, మొక్కజొన్న పంటలతో పాటు మామిడి, కూరగాయల తోటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వరి పంట 6321 ఎకరాలలో 3755 మంది రైతులకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ అధికారులు అంచనాలు వేశారు. మొక్కజొన్న 33 ఎకరాలలో 18మంది రైతులు, మామిడితోట 1141 ఎకరాలలో 446 మంది రైతులు, కూరగాయల తోటలు 1654 ఎకరాలలో 707 మంది రైతులకు తీరని నష్టం వాటిల్లిందని వ్యవసాయ అధికారులు తెలిపారు.అలాగే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చిన ధాన్యం తడిసిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మొత్తం మీద వడగళ్ల వానతో వరి, మొక్కజొన్న, మామిడి, కూరగాయల తోటలకు నష్టం జరగడంతో తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే పంట నష్టంపై అంచనాలు తయారు చేసి నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

## మండలంలో వర్షం... నేలకొరిగిన పంటలు

**ఝరాసంగం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షానికి రైతులు సాగు చేసుకుంటున్న పంటలు (జొన్న పంట) నేలకొరిగాయి. సాగులో ఉన్న పంటలు ఉరుములు మెరుపులతో కూడి పడిన వర్షానికి నీటిపాలు కావడంతో అన్నదాతల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

## వార్డుల్లో పర్యటించిన మున్సిపల్ కమిషనర్

**గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త):**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా వాటర్ లైన్‌మెన్‌లతో కలిసి వార్డుల్లో తిరుగుతూ మిషన్ భగీరథ నీటి అంతరాయం ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం మున్సిపల్‌లో జరుగుతున్న డ్రైనేజీ క్లీనింగ్, స్వీపింగ్, ఇంటింటికి చెత్త సేకరణను పరిశీలించి శానిటేషన్ జవాన్లకు, సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.


నల్లా ద్వారా వస్తున్న మిషన్ భగీరథ నీటిని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

## పిడుగుపాటుకు విద్యార్థి మృతి

**కొండాపూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** పిడుగు పాటుకు విద్యార్థి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గంగారం గ్రామంలో చోటు చేసుకుంది. గంగారం గ్రామానికి చెందిన సంతోష్ కళాశాలకు వెళ్లి చదువు అందుకుని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో ఏకదాటిగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురుస్తున్న క్రమంలో వర్షం నుంచి తప్పుకునేందుకు విద్యార్థి సంతోష్ చెట్టు కిందకు వెళ్లిన తరుణంలో పడిన పిడుగుతో విద్యార్థి సంతోష్ అక్కడికి అక్కడే మృత్యువాత పడ్డాడు.

## చేపలు పట్టేందుకు వెళ్లి... వ్యక్తి మృతి

**జోగిపేట ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** చేపలు పట్టేందుకువెళ్లి ప్రమాదవశాత్తు నీళ్లతో వలలో చుట్టుకుపోయి వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని మన్‌సాన్‌పల్లిలో గురువారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... మండల పరిధిలోని మన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన చాకలి కిష్టయ్య(43) చాపలు పట్టడానికి ఇంట్లోనుంచి వెళ్లి రాత్రికి ఇంటికి తిరిగి రాలేదు. గురువారంనాడు మంజీర నదిలో చేపల వల చుట్టకొని మునిగి మృతిచెందినట్లు గుర్తించారు. తల్లి భూమమ్మ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు జోగిపేట ఎస్ఐ పాండు తెలిపారు.

**రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి...**

**కొల్చారం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో గురువారం జరిగింది. పోలీసులు కథనం ప్రకారం...రంగంపేట గ్రామానికి చెందిన ఒరెడి ఎల్లయ్య(50) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం సాయంత్రం పొలం వద్దకు వెళుతూ జోగిపేట నుండి మెదక్-జోగిపేట రోడ్డును దాటుతుండగా వేగంగా వస్తున్న టీవీఎస్ ఎక్సెల్ ఢీకొట్టింది. తలకు తీవ్ర గాయాలు కావడంతో మెదక్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా గురువారం వేకువ జామున మృతి చెందినట్లు తెలిపారు. గుడ్డిగారి మొగులయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు.

## పిడుగుపాటుకు ఆవు మృతి

**చేర్యాల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** పిడుగుపాటుకు జెర్సీ ఆవు మృతి చెందిన సంఘటన ముస్త్యాల గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ముస్త్యాల గ్రామ రైతు కేసిరెడ్డి సురేందర్‌రెడ్డికి చెందిన జెర్సీ ఆవు బుధవారం రాత్రి పిడుగు పడటంతో మృతి చెందిందని తెలిపారు. ఆవు విలువ రూ.1లక్ష యాభైవేల ఉంటుందన్నారు.విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ పెడుతల ఎల్లారెడ్డి బాధిత రైతును పరామర్శించి ఎమ్మెల్యే పల్లాతో ఫోన్లో మాట్లాడించారు. జరిగిన నష్టానికి ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వారు చెప్పారు.

**పిడుగుపాటుకు గేదె...**

**మనూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** పిడుగు పాటుకు గేదె మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని దోఫూర్‌లో గురువారం చోటు చేసుకుంది. మధ్యాహ్నం ఉరుములున మెరుపులతో కూడిన వర్షం కురుస్తున్న తరుణంలో దోఫూర్ గ్రామానికి చెందిన భోజిరెడ్డి వ్యవసాయ పొలం వద్ద పడిని పిడుగుతో గేదె మృత్యువాత పడింది. పేద రైతు భోజిరెడ్డిని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు వినతి చేస్తున్నారు.

## రైతాంగం సుభిక్షంగా ఉండేలా కాంగ్రెస్ పాలన

### వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



మాట్లాడుతున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

**జోగిపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేసి రైతాంగానికి అండగా ఉంటామని, తమది రైతు పక్షపాతి ప్రభుత్వమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారంనాడు జోగిపేటలో అందోలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో జోగిపేట మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆరంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి మంచి నాణ్యమైన ధాన్యాన్ని రూ.2320, రెండోరకానికి 2300లు చెల్లిస్తామని, ఇక సన్నరకాలకు అదనంగా ఐదు వందల బోనస్ చెల్లించటం జరుగుతుందని తెలిపారు. సన్నవడ్లకు బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని సేకరించటంతోపాటు రాష్ట్రంలో పేదలకు సన్నబియ్యం అందచేస్తున్నామని, దేశంలో ఎక్కడాలేని విధంగా పేదలకు సన్నబియ్యం అందచేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ధాన్యం సేకరణ మహిళా సంఘాల ద్వారా చేస్తున్నట్లు తెలిపారు. రాబోయేకాలంలో ప్రతి కుటుంబానికి, ప్రతీ వ్యక్తికి సన్నబియ్యం అందేలా చూస్తామన్నారు. అంతేకాకుండా ప్రతి ఎకరానికి సాగునీరు అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జహిరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్‌శెట్కార్, అడిషనల్ కలెక్టర్ మాధురి, డిసివో కిరన్‌కుమార్, డిఎం అంబదాస్ రాజేశ్వర్, డిఎస్‌వో శ్రీనివాస్‌రెడ్డి,ఆర్డీవో పాండు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్.జగన్మోహన్ రెడ్డి, జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఎం.జగన్మోహన్‌రెడ్డి, తహశీల్దారు ఉమాశంకర్, మార్కెట్ కార్యదర్శి సునీల్ పాల్గొన్నారు.

**జోగినాథ స్వామి కళ్యాణోత్సవంలో పూజలు**

జోగిపేటలో ఈ నెల 2వ తేదీ నుంచి కొనసాగుతున్న జోగినాథస్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన శివపార్వతుల కళ్యాణోత్సవానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. అనంతరం మంత్రి సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతర నిర్వహణకు సంబంధించిన విషయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.

## కాశీపూర్‌లో సామాజిక చైతన్య కార్యక్రమం

**కంది, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్పూర్తితో కల వివక్ష, అంటరానితనం రూపుమాపేందుకు పోరాటాలు నిర్వహించాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కాశీపూర్‌లో కుల వివక్ష పోరాట సంఘం ఆధ్వర్యంలో సామాజిక చైతన్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపులే ఏప్రిల్ 11న, ప్రపంచ మేధావి అంబద్కర్ ఏప్రిల్ 14న జయంతి వేడుకలను గ్రామ గ్రామాలన ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పలు గ్రామాల్లో నేటికి కుల వివక్ష కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టలు ఉన్నా పెత్తందారుల పెత్తనమే కొనసాగుతోందని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి అశోక్, జిల్లా కమిటి సభ్యులు బి కుమార్, నాయకులు అనిల్, సుదర్శన్, మల్లేశం, శ్రీశైలం, భాస్కర్, నాగరాజ్, అరవింద్, శ్యామ్, తరుణ్, నర్సింలు, నితిన్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలి

### -బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ఇసి సభ్యులు

**సిర్గాపూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** రేషన్ కార్డులకు ధరఖాస్తు చేసుకున్నవారికి కొత్త కార్డులు మంజూరు చేయకుండా పాత కార్డుల్లోనే పేర్లు నమోదు చేసి అందించడం సరికాదని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ఇసి సభ్యులు ఆరుణ్‌రాజ శేరికార్ అన్నారు. కొత్తగా పెళ్లయిన దంతపులు రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకుంటే పాతకార్డులు(తల్లిదండ్రుల)లలో పేర్లు నమదు చేస్తున్నారని వాపోయారు. మండల పరిధిలోని ఉజ్లంపాడ్ గ్రామంలో జరిగిన సంఘటనను అరుణ్‌రాజ్ శేరికార్ ఉదహరించారు.

## దోసపల్లిలో కాంగ్రెస్ పాదయాత్ర

**మనూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ప్రతిఒక్కరిపై ఉందని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంపల సిద్దారెడ్డి అన్నారు. గురువారం దోసపల్లిలో జై భీమ్,జై భాపు, జైసంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని పురవీధులగుండా నాయకులు పాదయాత్ర నిర్వహించారు. అంతకుముందు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి పాదయాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకాష్‌రావు పాటిల్, ఉపాధ్యక్షులు శివకాంత్ పాటిల్, కార్యదర్శి బీరప్ప, ఉపాధ్యక్షులు సంగమేష్‌పాటిల్, నాయకులు సత్యనారాయణ, జైరాజ్, ప్రభు, నారాయణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సిర్గాపూర్‌లో వార్షిక ఉత్సవాలు

**సిర్గాపూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చీమల్‌పాడ్ గ్రామంలో హనుమాన్ మందిరం వార్షిక ఉత్సవాలు రమణీయంగా కొనసాగాయి. వార్షికోత్సవంలో భాగంగా గాధ పూజలు, గాధ భజనలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. బొంబాయి మహారాజ్ ఆధ్వర్యంలో వార్కారి సాంప్రదాయ భజన మండలి వారు భక్తి శ్రద్దలతో భజనలు చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల భక్తులు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## తారా కళాశాలలో ముగిసిన జాతీయ సెమినార్

**సంగారెడ్డి టౌన్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని తారా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సామాజిక శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో జరిగిన రెండు రోజుల జాతీయ సెమినార్ గురువారంతో ముగిసాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిఎస్ ప్రసాద్ పేర్కొన్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రిసెర్చ్ సదరన్ రీజినల్ సెంటర్ ఆర్థిక సహకారంతో రెండు రోజుల పాటు సెమినార్‌లో రాష్ట్రంతో పాటు ఆయా రాష్ట్రాల నుంచి పరిశోధకులు, టెక్నికల్ సెషన్స్ లో తమ పరిశోదనా పత్రాల ద్వార పబ్లిక్ పాలసీ ఏ విధంగా ఉండాలి, పబ్లికన పాలస రూపకల్పనలో సామాజిక శాస్త్రాల పాత్ర, అభివృద్ధికి పాబ్లిక్ పాలసీకి మధ్య వైరుధ్యాలు ఏ విధంగా ఉన్నాయి అనే వారిపై వివరించారని, వాటి మధ్య అంతరాలను తొలగించుటకు ఎటువంట చర్యఉ తీసుకోవాలో సెమినార్‌లో చర్చించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సెమినార్ కన్వీనర్ డాక్టర్ మల్లిక, డైరెక్టర్ డాక్టర్ జగదీశ్వర్, వైస్ ప్రిన్సిపాల్ నిర్మల, కో-కన్వీనర్ డాక్టర్ జోష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ అనురాథ,,, కళాశాల అధ్యాపకులు, ఆయా రాష్ట్రాలకు చెందిన కళాశాలల అధ్యాపకులు, పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

**కొల్చారం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో గత మూడు రోజుల నుండి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం ఆలయ ప్రాంగణంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య పురోహితులు అమ్మవారి కల్యాణాన్ని అందంగా పూలతో ముస్తాబు చేసిన మండపంలో అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. కళ్యాణం అనంతరం అమ్మవారికి మహిళలు ఓడి బియ్యం సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ముత్యంగారి మేఘమాల సంతోష్, పిఎసిఎస్ చైర్మన్ చిన్నారం ప్రభాకర్, ప్రముఖ వ్యాపారవేత్త శ్రీధర్ గుప్త, సంతోష్ కుమార్, సత్య గౌడ్, ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో6: నాయబ్ తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న మల్లేశం

## గుమ్మడిదల మండల నాయబ్ తహశీల్దార్‌గా మల్లేశం

**గుమ్మడిదల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** గుమ్మడిదల మండల నాయబ్ తహశీల్దార్‌గా మల్లేశం గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఎవరికి ఎలాంటి అవసరం ఉన్నా నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తూ, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటానని అన్నారు. ఇక్కడ గతంలో పనిచేసిన నాయబ్ తహశీల్దార్ కరుణాకర్‌రావు బదిలీపై జహీరాబాద్‌కు వెళ్లారు.

## స్వామి వారిని దర్శించుకున్న కార్పొరేషన్ చైర్మన్లు

**కొమురవెల్లి, ఏప్రిల్ 10,ప్రభాతవార్త :** శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామిని గురువారం రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జగదీశ్వర్, ఫిషర్స్ కార్పొరేషన్ చైర్మన్ సాయికుమార్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మల్లయ్య, చిన్న మల్లికార్జున్, పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎక్సైజ్ స్టేషన్‌లో ఆటో వేలం

**హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** నేడు (శుక్రవారం) హుస్నాబాద్‌లోని ఎక్సైజ్ కార్యాలయంలో ఆటోకు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని ఎక్సైజ్ సీఐ పవన్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ఉదయం 11 గంటల వరకు స్టేషన్‌లో దరావత్ చెల్లించి రశీదు పొంది వేలంలో పాల్గొవాలని వివరించారు.

## ఘనంగా సీతారామచంద్రస్వామి రథోత్సవం

**బెజ్జంకి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దాచారం గ్రామంలోగల పురాతన ఆలయమైన శ్రీసీతారామాలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం వేకువజామున స్వామి వారి రథోత్సవాన్ని ప్రారంభించారు. భక్తుల ఆటపాటలతో గ్రామ ప్రధాన వీధుల్లో స్వామి వారి రథాన్ని ఊరేగిస్తూ మంగళహారతులతో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో భక్తులు, చుట్టుపక్కల నగ్రామస్తులు, అధికారులు తదితరులు పాల్గొని స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు.

## పరిశుభ్రత, రక్తహీనతపై అవగాహన సదస్సు

**సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చింతమడక గ్రామంలో అంగన్‌వాడీలో గురువారం పరిశుభ్రత,రక్తహీనతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఐసి సుప్రియ, వసంతలు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు పోషణ విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలన్నారు. కిశోర బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరూ భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. బాలికలు రక్తహీనతకు గురి కాకుండా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిఓ విష్ణు, కో-ఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

## రామకోటి రామరాజుకు భద్రాచల దేవస్థాన ఆహ్వానం

**గజ్వేల్, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త):**

భద్రాచల దేవస్థానం వారు గజ్వేల్‌లోని శ్రీ రామకోటి భక్త సమాజం సంస్థ సేవను గుర్తించి మూడోసారి అప్పగించిన కోటి తలంబ్రాల దీక్ష కార్యక్రమం 45 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అద్భుతంగా నిర్వహించి భద్రాచల సీతారాముల కళ్యాణానికి 250 కిలోల గోటి తలంబ్రాలు అందించారు. సీతారాముల కళ్యాణ ముత్యాల తలంబ్రాలను 100 కిలోలు రామకోటి సంస్థకు ఇవ్వనున్నట్లు భద్రాచలం ఆహ్వానం పంపిందని సంస్థ అధ్యక్షుడు రామకోటి రామరాజు తెలిపారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ ముత్యాల తలంబ్రాలను తీసుకువచ్చి కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న వేలాది మంది భక్తులకు అందిస్తానని తెలిపారు.

# విద్యార్థుల చదువుకోసం ఉప్పల ట్రస్ట్ ఆర్థిక సాయం



విద్యార్థుల చదువుకై 50 వేల రూపాయల చెక్కు అందజేస్తున్న ఉప్పల వెంకటేష్

**తలకొండపల్లి,ఏప్రిల్10,ప్రభాతవార్త;**
తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్, మాదాయ పల్లి గ్రామాలకు చెందిన నిరుపేద విద్యార్థుల చదువుకై ఉప్పల్ చారిటబుల్ ట్రస్ట్ నుంచి ట్రస్ట్ అధినేత, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గురువారంనాడు 50వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేశారు. నిరుపేద విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బంది ఉండడంతో గుర్తించిన ఉప్పల వెంకటేష్ వెల్జాల్ గ్రామానికి చెందిన పోలేపల్లి జ్యోతి కుమారస్వామి పిల్లలు సుప్రియ, మనిదీక్షిత్, మాదాయపల్లి గ్రామానికి చెందిన భూష మోని మాధవి, శీను, పిల్లలకుతన ప్రశ్ననుంచి 50వేలరూపాయల ఆర్థిక సహా యాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలోని పేదకుటుంబాలకు చెందిన, ఆర్థిక స్తోమత లేని పిల్లలచదువులకై ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేస్తున్నామని, ఎంతోమంది పిల్లలు తెలివితేటలున్నప్పటికీఆర్థికఇబ్బందులతో చదువుకు దూరంగా ఉండ టాన్ని గమనించి వారికి తోచిన సాయం అంద జేసిస్తున్నట్లు ఆయన ఈసందర్భంగా తెలిపారు. అంతారంమాజీ సర్పంచ్‌వెంకటయ్య రాములుయాదవ్‌ప్రొద్దుటూరు కిషోర్, బూరుగు శ్రీధర్, శీను, నరేష్, నరసింహా గౌడ్ తదితరులున్నారు.

## విజ్ఞాన సభను విజయవంతం చేయండి : మరాటి వివేక్

**యాచారం ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** అంబేద్కర్ ఆశయాలు నెరవేరాలంటే అన్ని వర్గాల వారు విద్యా ఉద్యోగం ఆర్థిక ఎదుగుదల అవసరమని జై భీమ్ ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మరాటి వివేక్ పిలుపునిచ్చారు. యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో జై భీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13న నిర్వహించబోయే విజ్ఞాన సభ విజయవంతం చేయాలని కోరారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం బడుగు బలహీన వర్గాలందరూ చైతన్యవంతులై సమసమాజ నిర్మాణం కోసం పాటుపడాలన్నారు. జైభీమ్ యూత్ ఏర్పడి 25 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా జ్ఞాన సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఆశయసాధకులు దిగంబర్ కాంబ్లే విచ్చేయు చున్నట్లు తెలిపారు. ప్రజాగాయకులుయువకళాకారుడు గోరేటి (గొంతుక) రమేష కళాబృందంచే సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయ నున్నట్లు తెలిపారు. సుమారుగా500మందితో భారీ ఎత్తున ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కేవలం గ్రామంలోని ఉద్యోగులు యువజనుల ఆధ్వర్యంలో నిధులు సేకరించి సభ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో గతంలోచేసినసేవలు భవిష్యత్తులో చేయబోయి సేవలు గురించి తెలియ జేస్తున్నట్లు పేర్కొన్నారు. నంది వనపర్తి జైభీమ్ యూత్ సభ్యులైన ప్రభుత్వ ఉద్యోగులనుసామాజికసేవలో పనిచేసే వారికి ఘనంగా సన్మానం చేయ నున్నట్లు తెలిపారు. సమాజంలో విద్యాఉపాధినైపుణ్యంపైపూర్తి అవగాహన కోసం ఈసమావేశం సభ నిర్వహించ బోతున్నట్లు తెలిపారు. జై భీమ్ యూత్ఆధ్వర్యంలోయూత్‌చేస్తున్నపనులుక్రమశిక్షణతోచేసిన కార్యక్ర మాలపై వివరించునట్లు తెలిపారు. నియోజకవర్గం లోని వివిధ మండలాల నుండి అన్ని గ్రామాల అంబేద్కర్ ఆశయ సాధకులు రావాలని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బిఆర్ఎస్ సన్నాహక సభను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర్ యాదవ్

**మేడ్చల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ఆవిర్భావ సభ సందర్భంగా నిర్వహించే నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని మేడ్చల్ మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్ కోరాడు. మేడ్చల్‌పట్టణంలోనిబిఆర్ఎస్‌క్యాంపుకార్యాలయంలో మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ, మేడ్చల్ మండల పార్టీ ముఖ్యనాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల పార్టీ ఆవిర్భావ సభసందర్భంగాఈనెల14నశామీర్‌పేట మండలంలోని అల్యాబాద్‌లో నియోజకవర్గ సన్నాహక సభను జరుగనున్నదని తెలిపారు. పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్న ఈ సభకు మేడ్చల్ ఉమ్మడి మండలంలోని మున్సిపాలిటీలు, మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లి హాజరుకావాలని కోరాడు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్,ప్రధాన కార్యదర్శి సుదర్శన్, గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధ్యక్షుడు సంజీవగౌడ్,యువజన అధ్యక్షుడు హరత్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మల్లికార్జున్‌స్వామి, వీరభద్రారెడ్డి, రాజమల్లారెడ్డి, వసంత, రాగజ్యోతి పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విజయకేతనం



శ్రీ చైతన్య స్కూల్లో బహుమతులు పొందిన విద్యార్థులు

**ఇబ్రహీంపట్నం,ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం శ్రీ చైతన్య పాఠశాలలో ఇటీవల విడుదలైన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ (ఐ ఎన్‌టిఎస్‌ఓ)లో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. గురువారం విలేకరులతో ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఐ ఎన్ టి ఎస్ ఓ ఫలితాల్లో వరసగా రెండో సంవత్సరం గ్రాండ్ ప్రైజ్ లాప్టాప్ తో పాటు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు ఇద్దరు ఇద్దరు చొప్పున పంచమ బహుమతులను ఐదుగురు విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. వీటితోపాటు మొత్తం 324 మంది విద్యార్థులు వివిధస్థాయిల్లో బహుమతులు గోల్డ్‌మెడల్స్ ప్రశంసపత్రాలు అందుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం బహుమతులను ఇబ్రహీంపట్నం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రసింగ్ చేతుల మీదుగా అందజేశారు. తెలంగాణ శ్రీచైతన్య స్కూల్స్ చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, జోనల్ మ్యూజియం సయ్యద్ ఖాసిం అలీ విద్యార్థులను అభినందించారు. అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చంద్ర సింగ్ మాట్లాడుతూ.. పరీక్ష ఏదైనా ఇంత అద్భుత విజయాలు వరుసగా సాధిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ లాంటి గొప్పవిద్యాసంస్థలు ఇబ్రహీంపట్నం ఉండడం గర్వకారణం అన్నారు. స్కూల్ డిన్ డి రాకేష్, వైస్ ప్రిన్సిపాల్ శ్రావణి, ప్రైమరీ ఇన్చార్జ్ ఎం సురేఖ, ఉపాధ్యాయులుమాధవి, శివకుమార్, లింగం, కల్పన, సింధు, అశ్విని, సరళ పాల్గొన్నారు.

## ఆలయ చైర్మన్‌గా కాశీనాథ్ ప్రమాణ స్వీకారం



కాశీనాథ్‌ను సన్మానించిన నేతలు

**మేడ్చల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలోని శ్రీ దాక్షాయణజ సమేత రామలింగేశ్వర స్వామిఆలయ వంశ పరంపర్య ధర్మకర్త (చైర్మన్)గా ఎన్నికైన దాత్రికకాశీనాథ్ గురువారంప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు వివిధపార్టీనాయకులు, పురప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేసి ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ ఆలయ అభున్నతికి తన వంతు కృషి చేస్తానని తెలిపాడు. వివిద పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మల్లేష్ గౌడ్, జంగ హరికృష్ణ, చాప రాజు, వంశీ విజయ్, వెంకటేష్, విజయ్ పాల్గొన్నారు.

# మున్నూరుకాపుల రణభేరిని విజయవంతం చేయాలి

### 13న ఛలో హైదరాబాద్ కార్యక్రమం

### మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ ఉగ్గే శ్రీనివాస్‌పటేల్

**శామీర్‌పేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**
ఈ నెల 13న హైదరాబాద్‌లో జరిగే మున్నూరుకాపుల రణభేరి కార్యక్రమానికి భారీఎత్తున మున్నూరుకాపులు పాల్గొని విజయవంతం చేయాలని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ ఉగ్గే శ్రీనివాస్‌పటేల్ పిలుపునిచ్చారు. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో మండల కమిటీ అధ్యక్షులు కటికం రాజు పటేల్ ఆధ్వర్యంలో మున్నూరుకాపుల రణభేరి ఛలో హైదరాబాద్ కార్యక్రమ పోస్టర్‌ను ఆయన పాల్గొని ఆవిష్కరించారు.
ఈ సందర్భంగ రాష్ట్ర కన్వీనర్ ఉగ్గే శ్రీనివాస్‌పటేల్ మాట్లాడుతూ ఈనెల13న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు ధర్నా చౌక్‌వద్ద నిర్వహించే మున్నూరుకాపుల రణభేరిని జయప్రదం చేయాలని కోరారు.
మేడ్చల్‌జిల్లామున్నూరు కాపుసంఘంగౌరవాధ్యక్షులు మామిండ్ల శ్రీనివాస్ పటేల్, మండలకమిటీ ఉపాధ్యక్షులు సింగం జైహింద్‌పటేల్, కోశాధికారిసింగం భాగయ్యపటేల్, సలహాదారులు డి.వెంకటేశ, గ్రామఅధ్యక్షులు ఎల్. దయానంద్,ప్రధాన కార్యదర్శిక్యాతం రవి, మాజీ అధ్యక్షులు భాస్కర్, నాయకులు ఎస్.నర్సయ్య, ఎస్.కృష్ణ,ఎస్.పవన్,కార్యవర్గ సభ్యులు పరమేశ్



లక్ష్మాపూర్‌లో మున్నూరుకాపుల రణభేరి పోస్టర్‌ను ఆవిష్కరించిన మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ ఉగ్గే శ్రీనివాస్‌పటేల్,పాల్గొన్న నాయకుల దృశ్యం

,వి.వేణుగోపాల్, ఎస్. సత్తయ్య,వి.శ్రీనివాస్,మల్లేశ్, ఎస్. సుజిత్‌పాల్, వి.భాను,జయాలపాడు, ఎస్.భాస్కర్, పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుద్దుల జంగయ్య

**కొందుర్గు, ప్రభాతవార్త, ఏప్రిల్ 10 :** భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ లాంటి ఎంతోమంది యువకులు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేశారని, కులమతాలకంటే దేశమే మిన్న అని భావించారని, కానీ నేటి బీజేపీ పాలకులు అధికారం కోసం కులాన్ని, మతాన్ని వాడుకుంటూ ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుద్దుల జంగయ్య అన్నారు. గురువారం సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కొందుర్గు చౌరస్తాలో అంబేద్కర్ వాదాన్ని కాపాడుకుందాం.. భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం అని నినాదాలు చేస్తూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బుద్దుల జంగయ్య మాట్లాడుతూ 370 ఆర్టికల్ రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు, వక్ఫ్ చట్ట సవరణ లాంటి విషయాల్లో అందరినీ విశ్వాసంలోకి తీసుకోకుండా ఏకపక్షంగా చట్టాలు చేస్తూ మైనార్టీలను అభద్రతా భావానికి గురిచేస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. భారతదేశంలో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయని, ప్రశ్నించినవారిపై అక్రమ కేసులు బనాయిస్తూ నిర్బంధాలకు గురిచేస్తున్నారని, సిబిఐ, ఈడీ, ఎలక్షన్ కమిషన్ తదితరరాజ్యాంగ సంస్థలను దుర్వినియోగ పరుస్తున్నారని ఆరోపించారు. ఉత్తర, దక్షిణ రాష్ట్రాల మధ్య వివక్షణ కనబరుస్తూ రెండుప్రాంతాలమధ్య విద్వేషాలుపెంచేచర్యలు చేపడుతున్నారని, సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి పదేళ్ల కాలంలో ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలను తీసివేస్తున్నారని ఆరోపించారు. దళిత, ఆదివాసీబలహీనవర్గాలపై దాడులు, మహిళలపై లైంగిక దాడులు, మైనార్టీలపై దాడులు, కుల వివక్షత, అంటరానితనాన్ని ప్రోత్సహిస్తున్నారని, రైతాంగ సమస్యలు పట్టనట్టు వ్యవహరిస్తూ రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే బిజెపి ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రతి ఒక్కరు వ్యతిరేఖించాలని, దానికి అంబేద్కర్ ఆశయాన్ని కాపాడడంతో పాటు రాజ్యాంగాన్ని రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. సిపిఐ జిల్లేడ్ చౌదరిగూడ మండల కార్యదర్శి జిల్లెల్ల వెంకటేష్, బీకేఎంయూ జిల్లా కోశాధికారి ఎం.కృష్ణ, ఏఐటీయూసీ మండల కార్యదర్శి సి.సురేష్, బీకేఎంయు నాయకులు భూపాల్, రఫీక్, జంగయ్య, పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న సిపిఐ నాయకులు

## సిఎం సహాయ నిధి పేదలకు వరం



సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**దుద్యాల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఈర్లపల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ు కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ రవి నాయక్, గ్రామ అధ్యక్షుడు చెన్నారెడ్డి పంపిణీ చేశారు. రాథోడ్ బిల్యా నాయక్ కు రూ.72,000, నీలి విట్టల్ కు రూ. 18,000 చెక్కులు పంపిణీ చేశారు. నిరుపేద కుటుంబాలకు చెందిన ఆర్థిక స్తోమత లేని బాధితుల వైద్య ఖర్చులకు సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలనిసూచించారు. రాహుల్, మొగులయ్య, శంకర్‌నాయక్, సల్యానాయక్, రతన్ నాయక్ పాల్గొన్నారు.

## సత్తా చాటిన పైనీయర్ స్కూల్ విద్యార్థిని

### నం.1 ర్యాంక్ ర్యాంక్ సాధించిన మహేశ్వరీ

**దౌల్తాబాద్,ఏప్రిల్10,ప్రభాతవార్త:** వికారాబాద్‌జిల్లా దౌల్తాబాద్ మండలంలో 13 సంవత్సరాలుగా కొనసాగుతూ..మండలంలో నం.1 స్కూల్‌గా పేరు పొందిన గోకఫస్లవాద్ గ్రామంలోని పైనీయర్ ఇంగ్లీష్ మీడియంస్కూల్ విద్యార్థిని మహేశ్వరీ 5వ తరగతి ప్రవేశ గురుకుల (టి.జి-సెట్) పరీక్షలో కొడంగల్ తాలుకాలో నం.1 ర్యాంక్,జిల్లాలో 35వ ర్యాంక్ సాధించింది. ఈ సంధర్భంగాస్కూల్ ప్రిన్సిపాల్ జయరాసు మాట్లాడుతూ...తమ పాఠశాల నుండి 49మంది విద్యార్థులు గురుకుల ప్రవేశపరీక్ష రాయగా అందులో 41మంది ఉత్తీర్ణులయ్యారని,తమస్కూల్ విద్యార్థినికి తాలుకా నం.1 ర్యాంక్‌రావడం మాకు చాలా గర్వకారణం అని అన్నారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ వీరేశం,డైరెక్టర్ సుధాకర్ విద్యార్థి మహేశ్వరికి స్వీట్లు తినిపించి అభినందించారు. ఉపాధ్యాయులు జగదీశ్,రాజ్ కమల్,అబ్దుల్ రహెమాన్,శ్రీనివాస్,నర్సిములు,శ్వేత,మహమూద,నజీమా,మహాలక్ష్మి, మంజుల,మాదవి,మనీష,అరుణ,యశోద,కవిత,మౌనిక,గోవిందమ్మ, అనిత,స్వాతి పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిడివో,నాయకులు

**చౌడాపూర్,ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** వేసవి కాలం ప్రారంభం కావడంతో ప్రజల దాహార్తిని తీర్చడానికి చౌడాపూర్ గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయఆవరణలోచలివేంద్రాన్ని ప్రారంభించారు.. ప్రజలకు మంచినీరు, అంబలి,మజ్జిగ అందుబాటులో ఉంచనున్నట్లు అధికారులు తెలిపారు. ఎంపిడిఓ సోమలింగం, గ్రామ స్పెషల్ ఆఫీసర్ ప్రభులు, రమేష్ సూపరిండెంట్ రమేష్, ఎంపీవో ఇన్చార్జి రాజిరెడ్డి, ఏవో పరిమళ,మండల కాంగ్రెస్‌పార్టీఅధ్యక్షుడు,అశోక్,యాదయ్య,సలీం,గ్రామప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్య పెన్నిధి ముఖ్యమంత్రి సహాయ నిధి

### సంతోష్ నాయక్



సిఎం సహాయ నిధి చెక్కును అందజేస్తున్న యూత్ నాయకుడు సంతోష్ నాయక్

**బొంరాస్‌పేట్,ఏప్రిల్10,ప్రభాతవార్త:** పేదల ఆరోగ్య పెన్నిధి ముఖ్యమంత్రి సహాయ నిధి అని జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు సంతోష్ నాయక్ అన్నారు. గురువారం బాపల్లి తండా గ్రామ పంచాయితీ పరిధిలోని పాలబాయి తండాకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు దేగావత్ ప్రతాప్ కు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 50 వేల రూపాయల చెక్కు ను స్థానిక నేతలతో కల్సి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా వారికి భరోసా కల్పిస్తూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోనీ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటుందని ఆయన అన్నారు. కాగా బాధితుడు గత కొద్ది రోజుల క్రితం ప్రమాద వశాత్తూ భవనం పై నుండి క్రింద పడి ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడని ఆయన తెలిపాడు. ఆర్థిక ఇబ్బందుల వల్ల మెరుగైన చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిదిని బాధితుడు ఆశ్రయించగా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థికంగా ఊరట లభించిందని ఆయన తెలిపారు. చెక్కు పంపిణి కార్యక్రమంలో పార్టీ స్థానిక నాయకులు బాపల్లి మాజీ సర్పంచ్ మహేందర్ సింగ్ ,దాస్య నాయక్ , చత్రు రాథోడ్, హీర్యా నాయక్, గోపాల్ నాయక్, మోహన్ నాయక్, హన్మంతు, విజేష్ తదితరులున్నారు.

## డయల్ యువర్ డీఎం

**మేడ్చల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** మేడ్చల్ బస్ డిపో పరిధిలోని ఆర్టీసీ ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికిగాను నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ డిపో మేనేజర్ సుధాకర్ ఓప్రకటనలో పేర్కొన్నారు. నేడుమధ్యాహ్నం 3 గంటల నుండ సాయంత్రం4గంటలవరకు నిర్వహిస్తున్నామని, ప్రయాణికులు సమస్యలను 9959226152 నంబర్‌లో సంప్రదించి తెలియజేయాలని కోరాడు.

## ముగిసిన ఉచిత కంటి వైద్య శిబిరం

**తలకొండపల్లి,ఏప్రిల్ 10, ప్రభాతవార్త;** తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం గురువారం నాడు ముగిసింది. టాస్క్ సీఈఓ సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో లట్టుపల్లి జగపాల్ రెడ్డి గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు ఉచిత కంటి వైద్య శిబిరానికి గ్రామస్తులు భారీగా హాజరై విజయవంతం చేశారు. గ్రామంలోని 700 మందికి ఉచిత కంటి పరీక్షలు 200 మందికి ఉచిత కంటి అద్దాల పంపిణీ, 75 మందికి శుక్లాల ఆపరేషన్ లు పూర్తి నిరుపేదలకు సేవ చేయడం ఎంతో అభినందనీయమని ఆయన కొనియాడారు. పుట్టిన గ్రామానికి ఎంతో కొంత మేలు చేయాలని దృఢ సంకల్పంతో నిరుపేద ప్రజలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు అద్దాలు పంపిణీ చేయడం నేటి సమాజంలో ఆదర్శనీయమని, తల్లిదండ్రులకు అన్నం పెట్టని ఈరోజుల్లో పేద ప్రజలకు మేలు చేకూర్చే విధంగా సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో ప్రోత్సాహన్ని ఇస్తుందని ఆయన తెలిపారు. అనంతరం అద్దాలను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. లట్టుపల్లి కృష్ణదేవరెడ్డి, సుధామణి, నందిని రెడ్డి శ్రీకాంత్ రెడ్డి శంకర నేత్రాలయ సిబ్బందిరాజు,ఐక్యతఫౌండేషన్‌సభ్యులు శ్రీపతి,శీను,కళ్యాణ్ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న సిపిఐ నాయకులు

### చెరువును తలపిస్తున్న అంగడి బజార్

## నిరసన తెలిపిన సిపిఐ నాయకులు

**చేర్యాల, ఏప్రిల్ 10,ప్రభాతవార్త :** పట్టణంలోని అంగడి బజార్ చౌరస్తా కొద్దిపాటి వర్షానికే చెరువును తలపిస్తుండటంతో గురువారం సిపిఐ నాయకులు నీటిలో నిలబడి వినూత్నంగా నిరసనలు తెలిపారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ ప్రతి మంగళవారం ఈ ప్రాంతంలో కూరగాయల సంత నిర్వహిస్తుంటారని అంతేకాకుండా ప్రధాన రహదారి కావడంతో నడిచేవారు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి అంగడి బజార్‌లోని స్థలంలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో ఈరి భూమయ్య, బాల మోహన్, జంగిలి యాదగిరి, పొన్నబోయిన మమత, నర్సింహాచారి, గూడెపు సుదర్శన్, మల్కని పార్థు, సురేందర్, అంజయ్య, సత్తయ్య,రాజు, నర్సయ్య, జహులమద్దిన్, ఇస్తారి, కనకవ్వ, రాజవ్వ, లచ్చవ్వ, ప్రమీల ఉన్నారు.

## 27న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి



సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

**చేర్యాల, ఏప్రిల్ 10,ప్రభాతవార్త:** ఈనెల 27న వరంగల్ (ఎల్కతుర్తి)లో జరిగే బిఆర్ఎస్ భారీ బహిరంగసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు ముస్త్యాల బాల్‌నర్సయ్య, ముస్త్యాల నాగేశ్వర్‌రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బిఆర్ఎస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేయడం తప్ప రాష్ట్ర ఒరగబెట్టిందేమి లేదన్నారు. సమావేశంలో నిమ్మ రాజీవ్‌రెడ్డి, మంగోలు చంటి, బూరగోని తిరుపతిగౌడ్, మేడిశెట్టి శ్రీధర్, పూర్మ వెంకట్‌రెడ్డి, శివగారి అంజయ్య, రంజిత కృష్ణమూర్తి, ఇన్నారెడ్డి, ఎండి.ఇక్బాల్, యాట యాదగిరి, సిద్దిరాములు, పాక పరుశరాములు, రామచంద్రం, బాగన్న, బిక్షపతి, శ్రీను, ఒగ్గు శ్రీశైలం, భూమిగారి రాజేందర్, సిద్దిలింగం, అమర్,వెంకటేశం ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది కలిగించొద్దు

### ఎస్సీ, ఎస్టీ కమిషన చైర్మన్ బక్కి వెంకటయ్య



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న బక్కి వెంకయ్య

**దుబ్బాక ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. గురువారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామంలో జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రవీణ్‌తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం దుబ్బాక, అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అనిరకాల సదుపాయాలు ఏర్పాటు చేయాలని, టర్పింగ్ కవర్లు, వడ్లను తరలించే లారీలను అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఎస్‌సిఎస్ చైర్మన్ శేర్ల కైలాసం, ఏపిఎం కృష్ణరెడ్డి, సిసి పరుశురాములు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెడ్డి బాల్‌నర్సింహులు, బిఆర్ఎస్ నాయకులు ర్యాకం శ్రీరాములు, చింతల కృష్ణ, బిజెపి నాయకులు ఇరుకొటి పర్దగౌడ్, కాంగ్రెస్ నాయకులు జంగి బిక్షపతి, సిద్దిని రాజు, సిద్దిని రాజమల్లు, సిఏలు సర్వేగారి రుక్మిణ, సిద్దిని బాల్ లింగవ్వ, రైతులు పాల్గొన్నారు.

## బడిబాట ప్రారంభించిన ఉపాధ్యాయులు

**అక్కన్నపేట, ఏప్రిల్ 10,ప్రభాతవార్త :** మండలంలోని గౌరవెల్లి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గురువారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శాతానికి పెంచేందుకు ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయివేట్ పాఠశాలలకు వేల్లే విద్యార్థుల ఇండ్లు వెళ్లి ప్రభుత్వ పాఠశాలలకు, ప్రైవేట్ పాఠశాలలకు ఉన్న వ్యత్యాసాన్ని వివరించదంతోపాటు విద్యార్థులకు ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను గురించి వివరించారు.ఈ బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విఆర్ఏ జంగపల్లి వెంకటనరపయ్య, రాజన్న తదితరులు ఉన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయంలో వేలంపాట

**హుస్నాబాద్ టౌన్, ఏప్రిల్ 10,ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో గురువారం దేవాయాయ ధర్మాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. వేలంలో పూజా ద్రవ్యాలు,కొబ్బరికాయలు అమ్మేందుకు రూ 3లక్షల 23వేలు,చీరలు కనుములు పోగు చేసుకుని అమ్ముకునుటకు రూ 3లక్షల 18వేలు,జాతర తర్వాత 10నెలల కొబ్బరి ముక్కలు పోగుచేసుకుని అమ్ముకునేందుకు 3 లక్షల 56 వేలు, మిశ్రమ బియ్యం పోగు చేసుకునుటకు 1లక్ష 92వేలుపచ్చి కొబ్బరి ముక్కలు పోగు చేసుకునేందుకు 1లక్ష,పారిశుద్యానికి రూ40వేలు, ఎలక్ట్రికల్ డెకరేషన్‌కు 69వేలు,కేటరింగ్‌కు రూ80,తడకలు పందిర్లు 5వేల ఫీట్లకు 30వేలు కాగా లడ్డు పులిహోరా ప్రసాదాల వేలానికి ఎవరూ రానందువల్ల పాట వేలం జరగలేదని విజయలక్ష్మీ తెలిపారు. అయితే నిర్వహించిన వేలంలో మొత్తం ఆదాయం 1కోటి 28లక్షల 9వేల రూపాయలు ఆదాయం రాగా గతంతో పోలిస్తే రూ 2లక్షల 61వేయి ఆదాయం అధికంగా వచ్చినట్లు వివరించారు.కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మెన్ లక్ష్మీ నారాయణ, మాజీ ధర్మకర్తలతో పాటు ఆలయ కార్యనిర్వాహణాధికారి కిషన్‌రావు తదితరులు ఉన్నారు.



ఆలయంలో వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

# చేపలు పట్టకుండా అడ్డుకుంటున్నవారిపై చర్యలు తీసుకోవాలి

### ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్



కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న ముదిరాజ్‌లు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** అక్బర్‌పేట-భూంపల్లి మండలం ఖాజీపూర్‌లో ముదిరాజ్‌లపై 3 దశాబ్దాలుగా దౌర్జన్యం చేస్తూ చేపలుపట్టకుండా అడ్డుకుంటున్న గ్రామస్తులపై అధికారులు చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు, ముదిరాజ్ జెఎసి రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరిని కలిసి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఖాజీపూర్ గ్రామానికి చెందిన కొంతమంది రాజకీయ నాయకులు ముదిరాజ్ మత్స్యకారులను గ్రామ బహిష్కరణకు గురిచేస్తూ 30 ఏళ్లుగా చేపల ఆదాయాన్ని గడిస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయమై అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఖాజీపూర్ ముదిరాజ్‌కు మత్స్య శాఖలో సొసైటీ ఏర్పాటు చేసి సభ్యత్వాలు ఇచ్చినప్పటికీ గ్రామస్తులు సుప్రీమ్‌గా భావిస్తూ ముదిరాజ్ లను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. కలెక్టర్ వెంటనే స్పందించి ముదిరాజ్ మత్స్యకారులకు చేపలు పట్టుకోవడానికి అనుమతులు ఇస్తూ మదిరాజ్ మత్స్యకారులకు రక్షణ ఇవ్వాలని కోరారు. ముదిరాజ్‌లకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ అకారం సత్తయ్య, పడిగే ప్రశాంత్, అరిగే కృష్ణ, శ్రవణ్, రాజేష్, వికాస్, సుధాకర్, ముత్యం, గణేష్, రమేష్, నరేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వర్ష సూచిక యంత్రం పరిశీలన

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 10,ప్రభాతవార్త:** చిన్నశంకరంపేటలో వర్ష సూచికను గురువారం జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి బద్రీనాథ్, తహసీల్దార్ మన్నన్‌తో కలిసి పరిశీలించారు. యంత్రాల పనితీరును పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా 21 మండలాల్లో యంత్రాలను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. పరికరాలను అమర్చడం, శుభ్రపర్చడం, మరమ్మతులు వంటివి పరిశీలించినట్లు తెలిపారు. వర్షాపాతాన్ని సరిగ్గా అంచనా వెయొచ్చని తెలిపారు. ఆయన వెంట జిల్లా డిప్యూటీ గణాంకాల అధికారి రవి, ఏఎస్‌వో ఏలియాలు ఉన్నారు.

## కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుంది

### జిల్లా ఆర్‌టిఎ సభ్యులు డాక్టర్ సూర్యచంద్రవర్మ



మాట్లాడుతున్న సూర్యచంద్రవర్మ

**సిద్దిపేట అర్బన్ ఏప్రిల్ 10 ప్రభాతార్త :** కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్య కర్తకు గుర్తింపు లభిస్తుందని తెలంగాణ రాష్ట్ర రీజి నల్ ట్రాన్స్ ఫోర్టు ఆథారిటీ(ఆర్‌టిఎ) జిల్లా సభ్యులు డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ అన్నారు. జిల్లా ఆర్‌టిఎసభ్యులుగా నియామకమైన డాక్టర్ లక్కరసు సూర్యచంద్ర వర్మను గురువారం పార్టీ శ్రేణులు ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌టిఎ సభ్యునిగా ప్రజలకు తన వంతు సేవలు అందిస్తానని తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జి.శ్రీనివాస్, దాస అంజయ్య, మెరుగు రాజు, బంక చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేస్తున్న కేంద్రంలోని బిజెపి సర్కారు



మాట్లాడుతున్న అత్తు

**సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** రాజ్యాంగాన్ని మనమే పరిరక్షించుకుందామని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ, సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు)లు అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని 31,32,43వ వార్డులో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అన్ని వర్గాల సంక్షేమానికి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. అన్ని వర్గాలను కేంద్రంలోని బిజెపి సర్కారు మోసం చేస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గంప మహేందర్‌రావు, బొమ్మల యాదగిరి, పూజల గోపికృష్ణ, సతీష్‌గౌడ్, వహీద్‌ఖాన్, నర్సింగ్ యాదవ్, గయాజుద్దీన్, పద్మ, సలీం, స్రవంతి, రజిని, రేణుకా, రాకేష్, సాయిప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## అలయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** అలయన్స్ సిద్దిపేట జిల్లా వైస్ గవర్నర్ సోమశివకుమార్ ఆధ్వర్యంలో జిల్లాలో ఇద్దరు రీజన్ చైర్మన్లు, నలుగురు జోన్ చైర్మన్లు, 17 క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు కోశాధికారుల ప్రమాణ స్వీకారోత్సవం, శిక్షణ తరగతులు గురువారం పట్టణంలోని పార్వతీ దేవి దేవాలయం ఆవరణలోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. అలాగే 12 ఎంది నూతన జీవిత సభ్యత్వాలను నమోదు చేసుకున్నారు. ఈనెల 12న వైశ్యభవన్‌లో జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని సభ్యులు హాజరు కావాలని అలయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ గందె ఈశ్వర్ చరణ్ తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు పసుల సతీష్‌కుమార్, మోర అంజయ్య, పెద్ది వైకుంఠం, ఆత్మరాములు, శివకుమార్, బాల్‌చంద్రం తదితరులు పాల్గొన్నారు.



అలయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న సిడిపిఒ సరిత

## గర్భిణీలకు వెయ్యి రోజులపై అవగాహన

**గజ్వేల్, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త):** పోషణ పాక్వాడలో భాగంగా మూడవ రోజు గజ్వేల్ మండల పరిధిలోని అహ్మదీపూర్ సెక్టార్ సింగాటంలోని రెండవ అంగన్వాడి కేంద్రంలో గురువారం గర్భిణీ స్త్రీలకు మొదటి వెయ్యి రోజులపై, చేతుల శుభ్రంపై అవగాహన కల్పించడంతో పాటు ఆర్‌బిఎస్‌కె కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిడిపిఒ సరిత మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలని, తనకు పుట్టిన బిడ్డకు రెండు సంవత్సరాల వయస్సు వచ్చే వరకు ఉన్న సమయాన్ని మొదటి వెయ్యి రోజులుగా పిలుస్తారని అన్నారు. ఈ సమయంలో తీసుకోవాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం గురించి వివరించారు.బిడ్డ పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని, ఆరు నెలలు వచ్చే వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో పోషణ అభియాన్ బ్లాక్ కో-ఆర్డినేటర్ పి.కిరణ్, సెక్టార్ సూపర్వైజర్ భవాని, ఆర్‌బిఎస్‌కె మెడికల్ ఆఫీసర్ తిరుపతి రెడ్డి, డాక్టర్ ఫాతిమా, భవాని, అంగన్వాడీ టీచర్లు మంజులత, అంభమ్మ, ఆశ వర్కర్లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు వెంటనే అందజేయాలి



ఐఓసి కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న బిజెపి నాయకులు

**గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త):** కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలతో ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నారని బిజెపి పట్టణ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్, మండల అధ్యక్షుడు పంజాల అశోక్‌గౌడ్‌లు విమర్శించారు. గురువారం గజ్వేల్‌లోని ఐఓసి కార్యాలయం వద్ద బిజెపి నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ డివిజన్ పరిధిలో 832 కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే వాటిని సంబంధిత లబ్ధిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ తానే స్వయంగా తుంగలో తొక్కడం దురదృష్టకరమన్నారు. గజ్వేల్ డివిజన్ పరిధిలోని లబ్ధిదారులు ఆరు నెలలుగా ఎదురిచూస్తున్నారని, ఆర్డీవో కార్యాలయంలో చెక్కులు ఉన్నా సైతం వాటిని లబ్ధిదారులకు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేయకుంటే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంతోపాటు కెసిఆర్ ఫాం హౌజ్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ధర్నా విషయాన్ని తెలుసుకున్న సిఐ సైదా తన సిబ్బందితో కలిసి బిజెపి నాయకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కుడిక్యాల రాములు, ఎల్కంటి సురేష్, నత్తి శివకుమార్, వడ్డేపల్లి ప్రసాద్, చెప్యాల వెంకట్‌రెడ్డి, మన్నె శేఖర్, కోదండం శ్రీనివాస్‌రెడ్డి, పల్లె రమేష్, మద్దూరి నర్సింహా, నాగుముదిరాజ్, మంగ వెంకట్, నాయిని సందీప్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, ఆర్‌కె.యాదవ్, ప్రవీణ్, మైస విజయ్, ప్రభాకర్, రాణి, నీరజ, స్వరాజ్యలక్ష్మి, దువ్వల రాజు, కర్నాల శ్రీనివాస్, గణపతి, మహేష్‌చారి, అనిల్, సాయికిరణ్, ప్రభు, రాజు, కరుణాకర్, నర్సింహారెడ్డి, చందు, రాజేశ్వర్, రామస్వామి, గోపాల్‌రాజు, వేణు, కన్నా, గోపాల్‌యాదవ్, దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో సహాయ కేంద్రం ఏర్పాటు

**కొండాపూర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** తహశీల్దార్ కార్యాలయంలో సహాయ కేంద్రం ఏర్పాటు చేశారు. తహశీల్దార్ కార్యాలయానికి వచ్చిన దరఖాస్తులను స్వీకరించడానికి గురువారం సహాయ కేంద్రాన్ని తహశీల్దార్ అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం, ఆదాయం, నివాసం, భూ సమస్యల ఫిర్యాదులు స్వీకరించ డానికి ప్రత్యేక సహాయ కౌంటర్‌ను ఏర్పాటు చేసి కార్యాలయానికి వచ్చిన వారి దరఖాస్తుల వివరాలు తెలుసుకొని సంబంధిత సెక్షన్‌కు పంపించడం వల్ల సమస్యలు తొందరగా పరిష్కరించడానికి సులువుగా ఉంటుందన్నారు. సహాయ కేంద్రం వద్ద జూనియర్ అసిస్టెంట్‌లు జయశ్రీ, ధనరాజ్‌లు ఉంటారని తెలిపారు.

# పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

### యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంక్షరెడ్డి



దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

**గజ్వేల్, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త):** కేంద్ర ప్రభుత్వం నిరంకుశత్వ పాలన కొనసాగిస్తుందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డి విమర్శించారు. గురువారం గజ్వేల్‌లో పెంచిన గ్యాస్ ధరలను నిరసిస్తూ అంబేద్కర్ చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోడి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆంక్షరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరువల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గ్యాస్ ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పెను భారంగా తయారైందన్నారు. రాష్ట్రానికి ప్రధాని నరేంద్రమోడి ఒక్క రూపాయి కేటాయించకుండా నియంత పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ప్రధాని నరేంద్రమోడి చేస్తున్న పాలనపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, రానున్న రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. 16 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన నడుస్తుందని, రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్న ఘనత రేవంత్‌రెడ్డిదే అన్నారు. కేంద్రం పెంచిన ధరలను దించకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, ప్రధాని మోడి కార్పోరేట్ వ్యవస్థకు కొమ్ముకాస్తూ పేదల జీవితాలను ఆగం చేస్తున్నారని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు అజార్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్య దర్శి నక్క రాములుగౌడ్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు సమీర్, ఆయా మండలాల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, సందీప్‌రెడ్డి, సాయి కుమార్, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, జంగం రమేష్‌గౌడ్, నేత నాగరాజు, చెప్యాల శేఖర్, దప్పు గణేష్, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పాదయాత్ర నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

## రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పాదయాత్ర

### పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంపై చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. మండల పరిధిలోని పుల్లూరులో గురువారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుతంత్రాలను ప్రజలకు తెల్చిచెప్పడం కోసమే రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాములు, పూజల గోపికృష్ణ, సాంబమూర్తి, కనకయ్య, మహిపాల్‌రెడ్డి, శివ, పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వడగండ్ల వానతో రైతులకు అపార నష్టం



నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**నంగునూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** వడగండ్లవానతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని మాజీ ఎంపిపి జావ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ రాగుల సారయ్యలు అన్నారు. గురువారం ఏవో గీత,ఆర్ఐ లింగం, ఎఈవోలతో కలిసి వడగళ్లవానతో నష్టపోయిన పంటలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికందుతున్న క్రమంలో బుధవారం రాత్రి కురిసిన వడగళ్ల వానతో మండల పరిధిలోని రాజ్‌గోపాల్‌పేట, ముండ్రాయి, పాలమాకుల, రాంపూర్, నర్మెట, మైసంపల్లి, వెంకటాపూర్ తదితర గ్రామాలలో రైతులకు తీరని నష్టం జరిగిందన్నారు. పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఐలయ్య, వేణు, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, చక్రవర్తి, బసవరాజు,రాములు, రంగు అశోక్‌గౌడ్, రైతులు ఉన్నారు.

**చిన్నకోడూరులో...**

వడగండ్ల వానతో మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వరి పంట, మామిడి తోటలకు తీరని నష్టం వాటిల్లిందని బిఆర్ఎస్ నాయకులు కామిని శ్రీనివాస్, ములకల కనకరాజు, సదానందంగౌడ్ అన్నారు. మండల పరిధిలోని మాచాపూర్, ఎల్లాయిపల్లి, కమ్మర్లపల్లి,కొత్తపల్లి గ్రామాలలో వడగళ్ల వానతో నష్టపోయిన పంటలను పరిశీలించి వారు మాట్లాడారు. ప్రభుత్వం పంటలు నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి వెంటనే నష్టపరిహారం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు కీసర పాపయ్య, మహేందర్, కొత్త శంకర్, రైతులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచడం దారుణం

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు



మాట్లాడుతున్న కడారి నాగరాజు

**నర్సాపూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం దారుణమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. గురువారం నర్సాపూర్‌లో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్ ధరను రూ. 50, పెట్రోల్, డీజిల్‌పై ప్రత్యేక ఎక్సైజ్ సుంకాన్ని విధించడాన్ని సీఐటీయూ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. సాధారణ సబ్సిడీ ఇతర కేటగిర్లకు చెందిన రెండు రకాల సింగారులో రూ. 50 చొప్పున పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం పేదలపై భారం మోపడమేనన్నారు. దీంతో ప్రజలపై దాదాపు 7 వేల కోట్ల భారం పడుతుందని పైగా పెట్రోల్ డీజిల్ పై 32,000 కోట్ల మేరకు ప్రత్యేక ఎక్సైజ్ సుంకాన్ని పెంచడం దారుణమన ఆయన మండిపడ్డారు. ఇప్పటికే ప్రజల జీవితాలు భారంగా మారాయని, తాజాగా గ్యాజర్ల పెంపుతో తీవ్రమైన ప్రభావం ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా చమురు గ్యాస్ ధరలు తగిన నేపథ్యంలో ఆ ప్రయోజనాలను ప్రజలకు అందించడానికి బదులుగా ప్రభుత్వం అదనంగా భారాలు మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు కేంనరద ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజుతో పాటు సిఐటియు నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## శ్రీ మల్లన్న గుడి నిర్మాణానికి రూ. లక్ష 116 విరాళం



మల్లన్నగుడి నిర్మాణానికి లక్ష 116 విరాళం అందజేస్తున్న మహేశ్‌గౌడ్

**నర్సాపూర్, ఏప్రిల్ 10. ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్నచింతకుంట గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో శ్రీ మల్లన్న స్వామి ఆలయం నిర్మిస్తున్నారు. ఈ మేరకు గ్రామానికి చెందిన మహేష్ గౌడ్ ఒక లక్ష 116 రూపాయలు ఈ ఆలయ నిర్మాణానికి విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు దాత మహేష్ గౌడ్‌ను ఆ మల్లన్న స్వామి దీవెనలతో నిండుగా ఉండి మరింత అభివృద్ధి చెందాలని ఆ దేవుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో దాత మహేష్ గౌడ్‌తో పాటు యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని కాపాడుదాం

**గజ్వేల్, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త):** దేశంలో సనాతన ధర్మాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హనుమాన్ దీక్షా పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామీజీ పేర్కొన్నారు. గురువారం కేసరి హనుమాన్ దేవాలయంలో హనుమాన్ దీక్ష మాలధారణ మహోత్సవంలో పాల్గొని భక్తులకు హనుమాన్ మాలధారణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ మాల ధరించిన భక్తులు 41 రోజుల పాటు నిష్టతో ఉండాలని, ప్రతిరోజు ఉదయం, సాయంత్రం భక్తిశ్రద్దలతో పూజల్లో పాల్గొనాలన్నారు. రెండు రాష్ట్రాలలో సుమారు లక్ష మందికి పైగా హనుమాన్ మాల ధరిస్తారని, హనుమాన్ మాల ధరిస్తే కష్టాలు ధరిచేరవని, ప్రతి ఒక్కరూ హనుమాన్ మాల ధరించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులను దుర్గాప్రసాద్ స్వామీజీ ఆశీర్వదించారు.



డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులు

## ఆత్మ కమిటీ డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం

**హత్నూర ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** జోగిపేట డివిజన్ ఆత్మ కమిటీ నూతన పాలక మండలి కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం గురువారం జోగిపేటలో జరిగింది. ఈ కమిటీలో ఎన్నికైన 23 మంది సభ్యులలో, హత్నూర మండలానికి చెందిన నలుగురు డైరెక్టర్లు కూడా ప్రమాణస్వీకారం చేశారు. బి.సురేందర్‌రెడ్డి, బైసాని విజయలక్ష్మి, ఆసిఫ్ హుస్సేన్, శ్రీనివాస్ డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్స వానికి జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆత్మ కమిటీ చైర్మన్‌గా తిమ్మన్నగారి మల్లారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు . కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కరే కృష్ణ, పాల్గొన్నారు.

## అంబేద్కర్ కళాశాలకు కంప్యూటర్లు అందజేత



కంప్యూటర్లు పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**హత్నూర, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల అంబేద్కర్ జూనియర్ కళాశాల విద్యార్థుల సౌకర్యార్థం 10 డెస్క్ టాప్ కంప్యూటర్లను సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గురువారం కలెక్టరేట్‌లో ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూదన్ కు అందజేశారు. నీట్, జెఇఇ మెయిన్స్, అడ్వాన్స్ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులకు ఉపయోగపడతాయని కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు చంద్రశేఖర్, మాధురి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్, ఫిసికల్ డైరెక్టర్ గణపతి, పిఈటి సూర్యం, లెక్చరర్ నరేష్ యాదగిరి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కళాశాల ప్రిన్సిపాల్ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు కు కృతజ్ఞతలు తెలిపారు.

### కలెక్టరేట్‌లో చలివేంద్రంను ప్రారంభం...

**సంగారెడ్డి మున్సిపాలిటీ ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** కలెక్టర్‌లో తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జిల్లా రెవెన్యూ అధికారి, ట్రెసా అధ్యక్షుడు గంగాధర్, సెక్రటరీ కిరణ్ మరియు కార్యవర్గ సభ్యులు, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్, సిబ్బంది పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని ఆర్‌డివో తనిఖీ



తహసీల్దార్ కార్యాలయంలో తనిఖీ చేస్తున్న ఆర్డీవో రవీందర్ రెడ్డి

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** తహసీల్దార్ కార్యాలయాన్ని ఆర్డీవో రవీందర్‌రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్రమ మట్టి, ఇసుక రవాణాను అరికట్టడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి విభాగాన్ని తనిఖీచేసి కార్యాలయానిక వచ్చే ప్రతి ఒక్కరికి జవాబుదారి విధంగా ఉండాని ఉద్యోగలను సూచించారు. అలాగే భూమి సమస్యలు, విద్యార్థుల కులం ఆదాయ సర్టిఫికెట్ జారీలో అలసత్వం వహించరాదని నాయబ్ తహసీల్దార్ నరేష్‌కు తెలిపారు. అలాగే కార్యాలయంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో నీరు తాగి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో అర్‌డిఓ వెంట తహసీల్దార్ దేవదాస్, గిర్ధవర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పాట్‌పల్లి జాతర గోడ పత్రిక ఆవిష్కరణ



శ్రీ సిద్దేశ్వరస్వామి జాతర గోడపత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**ఝరాసంగం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పాట్‌పల్లి గ్రామంలోని అతిపురాతనమైన శ్రీ సిద్దేశ్వర స్వామి జాతర ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం జాతర గోడ పత్రికలను ఆవిష్కరించారు. జాతర గోడపత్రికను బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి మహా మండలేశ్వర డాక్టర్ మహంత్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ దేవాలయ కమిటి బాధ్యులు, భక్తులతో కలిసి ఆవిష్కరించారు. ఈ నెల 11న శిఖర పూజ, ధ్వజారోహణం, 12న రుద్రాభిషేకం, పల్లకి సేవ, తాడ్లాపూర్ దత్తు మహారాజ్‌చే హరికథ, గానకచేరి, 13న ఆగ్గిగుండం, విశ్వమానవ ధార్మిక సభ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సిద్దేశ్వరానందగిరి మహారాజ్ పేర్కొన్నారు. కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని పునీతులు కావాలని సూచించారు.

## ముగిసిన మహాదేవుని జాతర

### అగ్ని గుండం తొక్కన భక్తులు

**కంగ్టి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** మండలపరిధిలోని గాజుల్‌పాడ్ గ్రామంలో మూడు రోజులుగా కొనసాగుతున్న మహాదేవుడి జాతర గురువారంతో ముగిసాయి. మహాదేవుడి జాతరను తిలకించేందుకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి మాజీ అధ్యక్షులు మాధవ్‌రావ్, మాజీ సర్పంచ్ సురేందర్ పాటిల్, విఠల్ మేస్త్రి, గౌసోద్దిన్, శ్రీనుపాటిల్, నాందేవ్‌పాటిల్, తండావాసులు పాల్గొన్నారు.

## నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంపల్లి గౌరీ శంకర్‌గుప్తా

**కొల్చారం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** ఈ నెల 11వ తేదీన శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటలకు మండలపరిధిలోని సంగాయపేట, వసురాం తండా, అంసాన్‌పల్లి, నాయిని జలాల్‌పూర్, కొంగోడ్, వరిగుంతం గ్రామాలలో నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి చేతుల మీదుగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండలంలోని మాజీ జెడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రస్తుత సింగిల్ విండో చైర్మన్‌లు, భారాస నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# నీటి కోసం కోటి కష్టాలు

### -మూగజీవాలకు తప్పని తిప్పలు
### -బసవేశ్వర ప్రాజెక్టు కోసం ఎదురుచూపులు

**సిర్గాపూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** తాగు, సాగు నీటి కోసం నియోజకవర్గ ప్రజలతో పాటు మూగ జీవాలకు కోటి కష్టాలు తప్పడం లేదు. నియోజకవర్గంలో చెప్పుకోదగ్గ నీటి వనరులు లేక అటు ప్రజలు ఇటు మూగజీవాలు తాగు నీటికి, రైతులు సాగునీటికి నిత్యం పాట్లు పడాల్సి వస్తోంది. కంగ్టి మండలంలోని ముకుంద్ నాయఖ్ తండాకు చెందిన నాలుగైదు మంది రైతులు ఏకంగా 300 పైగా ఆవులు, కోళ్లలను సాకుతూ జీవనం సాగిస్తున్నారు. ఆవులు,కోళ్యాగలను అయితే సాకుతున్నారు కాని ఎండా కాలంలో మూగజీవాలకు నీరు తాగించేందుకు రైతులు పడుతున్న పాట్లు చెప్పనలవిగా ఉన్నాయి. ముకుంద్‌నాయక్ తండాతో పాటు మండలంలో మూగజీవాలకు నీరు తాపే పరిస్థితి లేకపోవడంతో 25 కిలో మీటర్లకుపైగా దూరంలోని నిజాంసాగర్ వైపు సిర్గాపూర్ మండలం మీదుగా మూగజవాలను తీసుకుపోయి ఎండాకాలం పూర్తయ్యే వరకు మూగజీవాలకు సాకుతుంటారు. రోజుకు కొంత దూరం ఆవులన మూపుకుంటూ నీరు కాన వచ్చే వరకు వెళ్లి నీరు కానరాగానే అక్కడే ఉండి పశువుల దాహం తీరుస్తూ ఉంటారు. ఇది ఒక రోజో, ఒక నెలలో, ఒక ఏడాదో కాదు ఏకంగా దశాబ్ద కాలంగా ఆ రైతులు పశువుల దప్పిక తీరేందుకు ప్రతి ఏడు కోటి కష్టాలు పడుతూనే ఉన్నారు.



నిజాంసాగర్‌కు 300 ఆవులను తీసుకెళుతున్న దృశ్యం

**ప్రాజెక్టు పూర్తికి ప్రజల ఎదురుచూపులు...**

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గానికి నీరందేందుకు బసవేశ్వర ప్రాజెక్టు పనులను ప్రారంభించారుకాని నేటికి ఆ ప్రాజెక్టు పనులు ముందుకు సాగడం లేదు. బసవేశ్వర ప్రాజెక్టు పనులు పూర్తయితే నియోజకవర్గంలోని ఆయా మండలాల ప్రజలు పడుతున్న తాగు, సాగు నీటి కష్టాలు దూరం అవుతాయని చెప్పవచ్చు. భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో ప్రజలు పంటలను సాగు చేసుకోవడానికి, మూగజీవాల దప్పిక తీర్చేందుకు, ప్రజలు తమ దప్పిక తీర్చుకునేందుకు బసవేశ్వర ప్రజెక్టు పనులు పూర్తయితే సమస్య కొంత వరకు పరిష్కారం అవుతుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. బసవేశ్వర ప్రాజెక్టు పనులు పూర్తయ్యేలా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మండల ప్రజలు సూచిస్తున్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## బిఆర్ఎస్ రజితోత్సవ సభను విజయవంతం చేయాలి

### ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ఈ నెల 27వ తేదీన వరంగల్‌లోని ఎలకతుర్తిలో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన మల్కాపురం శివకుమార్‌లు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో రజతోత్సవ మహా సభ గోడ పత్రికను ఎమ్మెల్యే, డిసిఎంఎస్ చైర్మన్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాణిక్‌రావు, శివకుమార్‌లు మాట్లాడుతూ రాష్ట్రాని పాలించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ కమిటి చైర్మన్ విజయ్‌కుమార్, మాఈజ జడ్పీటిసి సభ్యులు బోడ స్వప్న భాస్కర్, జహీరాబాద్, ఝరాసంగం మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, పాక్స్ చైర్మన్ మచ్చేందర్, నాయకులు నామ రవి కిరణ్, యాకూబ్, మహిద్దిన్, అబ్దుల్లా, బండి మోహన్, నర్సింహాగౌడ్, శేఖర్‌రెడ్డి,మిథున్ రాజ్, గణేష్, చంద్రయ్య, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్



రెవెన్యూ కార్యాలయంలో హెల్ప్ డెస్క్‌ను ప్రారంభిస్తున్న తహసీల్దార్ అశోక్

**కొండాపూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ను తహసీల్దార్ అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అశోక్ మాట్లాడుతూ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు కావాల్సిన సహాయ, సహకారాలు హెల్ప్ డెస్క్‌లో పొందవచ్చున్నారు. కార్యాలయ పనులకు మధ్య దళారులను ఆశ్రయించవద్దని సూచించారు. హెల్ప్ డెస్క్‌లో జూనియర్ అసిస్టెంట్‌లు జయశ్రీ ధనరాజులు ప్రజలకు సేవలందిస్తారన్నారు. హెల్ప్ డెస్క్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ అశోక్ మండల ప్రజలకు సూచించారు.

## ప్రకృతిని నాశనం చేయొద్దు

### -జెఎసి నాయకులు

**గుమ్మడిదల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం నల్లవల్లి ప్యారానగర్‌లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారంతో 65వ రోజుకు చేరుకున్నాయి. నల్లవల్లి, గుమ్మడిదల మున్సిపాలిటీలోని అంబేద్కర్ చౌరస్తావద్ద నిర్వహించిన డంపింగ్ యార్డు వ్యతిరేక ధర్నాలో మండల జేఏసీ అధ్యక్షులు చిమ్ముల మహిపాల్ రెడ్డి మాట్లాడారు. ఏప్రిల్ 3వ తేదీన తహశీల్దార్ 17 రోజుల్లో ప్రజాభిప్రాయం తెలియజేయాలని సూచించారని, గడవు త్వరలో ముగియనున్న సందర్భంగా సుమారు 10 వేల మందితో మండల తాహశీల్దార్‌కు అభిప్రాయం తెలియజేస్తామని తెలిపారు. మున్సిపాలిటీతో పాటు తొమ్మిది గ్రామాల ప్రజలతో భారీ ఎత్తున తాహశీల్దార్ కార్యాలయానికి చేరుకొని ప్రభుత్వానికి కనువిప్పు జరిగే వరకు ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అక్కడ అసలు భూమి లేదని, ఎలాంటి సర్వే నెంబర్ కూడా లేకుండా కేవలం మిగులు భూమి అని చూపిస్తూ ఓ ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టడం సరైన పద్ధతి కాదని ధ్వజమెత్తారు. అడవిని నాశనం చేసే హక్కు ఎవరు ఇచ్చారంటూ ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల జేసీ నాయకులు, అన్ని పార్టీల అధ్యక్షులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఖేడ్‌లో భారీ వర్షం..రోడ్లన్నీ జలమయం

**నారాయణఖేడ్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** పట్టణంలో గురువారం ఒక్కసారిగా మేఘాలు కమ్ముకొని ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షానికి రోడ్లన్ని జలమయమయ్యాయి. ఎండ వేడిమితో ఇబ్బంది పడుతున్న ప్రజలకు వర్షం కురవడంతో కాస్త ఊరట లభించింది. వాతావరణం చల్లబడటంతో ప్రజలు ఎండ వేడిమి నుంచి ఊపిరి పీల్చుకున్నారు. దుకాణాలు, హోటల్స్, పాన్‌షాప్‌ల వద్ద కొద్దిపాటి వారి వస్తువులు చిందర వందర అయ్యాయి. కొన్ని చోట్ల విపరీతమైన గాలితో చెట్లు నేలకొరిగాయి. మనూర్ మండలంలోని ఫుల్‌కుర్తి గ్రామంలో కరెంటు స్తంభం నేలకొరిగినప్పటికీ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఈదురు గాలులతో భారీగా ఒక గంటకు పైడా వర్షం పడటం ఎప్పుడు చూడలేదని పలువురు దుకాణా దారులు అంటున్నారు. ఈదురు గాలులతో వర్షం కురవడం వల్ల మామిడి కాయలు నేల రాలడంతో మామిడి రైతులు లబోధిబోమంటున్నారు.

## నేడు మెదక్‌లో ఆత్మీయ సభ

### బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్‌గౌడ్



మాట్లాడుతున్న వాల్దాస్ మల్లేష్‌గౌడ్

**మెదక్ అర్బన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** ఈ నెల 11వ తేదీన ఉదయం 10 గంటలకు మెదక్ పట్టణంలోని సాయి బాలాజీ గార్డెన్‌లో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజి రెడ్డి, మల్క కొమురయ్యలకు ఆత్మీయ అభినందన సభ నిర్వహిస్తున్నామని మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు విచ్చేస్తున్న సందర్భంగా బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌ఛార్జిలు, మండల స్థాయి నాయకులు, మండల అధ్యక్షులు, జిల్లా స్థాయి నాయకులు, ముఖ్య కార్యకర్తలు అందరూ కూడా భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ ఆత్మీయ అభినందన సభను విజయవంతం చేయాలని ఆయన కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, ఎంఎల్ఎన్. రెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, జిల్లా నాయకులు రాజేందర్, ఓబీసీ మోర్చా శివ, మండల అధ్యక్షులు నాయిని ప్రసాద్, నవీన్, అవినాష్ రెడ్డి, చంద్రశేఖర్ రాజు, బికొండ రాములు, మాజీ మండల అధ్యక్షుడు ఆకుల ప్రభాకర్, రంజిత్ రెడ్డి, శంకర్ గౌడ్, మండల నాయకులు నరేష్, భాగేష్, వెంకట్, నర్సింలు, మల్లేష్, సాయిబాబా, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పేదల ప్రభుత్వం : ఎమ్మెల్యే

**మెదక్ అర్బన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** మా ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యం అని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. గురువారం మెదక్ మండలం బాలానగర్‌లో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు. అనంతరం సన్న బియ్యం పంపిణీ, లబ్ధిదారుడు కట్రోత్ శివ ఇంట్లో సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం దేశంలోని ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో మొదటిసారిగా ప్రారంభించారన్నారు. పేద, ధనిక అనే బేధాలు లేకుండా అందరికీ ఒకే రకమైన ఆహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభివృద్ధికి కృషిచేస్తుందన్నారు. అందులో భాగంగానే ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ ప్రవేశపెట్టిందన్నారు. భవిష్యత్‌లో విద్య, వైద్య రంగాలను మరింత అభివృద్ధి చేసుకుంటూ ముందుకెళతామన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా అందించడం ధ్యేయంగా పటిష్ట ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ శంకర్, తహశీల్దార్ లక్ష్మణ్ బాబు, అధికారులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బాలానగర్‌లో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

# అన్ని వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

**నిజాంపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని అన్నివర్గాలకు అండగా సమన్యాయం చేకూరుస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. ఈమేరకు గురువారం నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో నూతనంగా 33/11 కెవివిద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి ఆయన హాజరై భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే అభివృద్ధి చేసి చూపిస్తున్నామన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రతి ఒక్కపేద కుటుంబానికి సన్నబియ్యం అందజేసిన ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారిచే అని, భవిష్యత్తుతరం కోసం రామాయంపేటలో సుమారు 25 ఎకరాలలో 200 కోట్లు పెట్టి ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టామని నిజాంపేట మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహసీల్దార్ రమ్యశ్రీ, ఎంపీడీవో రాజిరెడ్డి, విద్యుత్ శాఖ ఎస్.ఇ. శంకరయ్య, రామాయంపేట ఏడీఈ ఆదయ్య, డి.ఈ గరుత్మంతా రాజు, ఏఈ గణేష్, మాజీఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు, కాంగ్రెస్ నాయకులు ముత్యంరెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, దేమె యాదగిరి, ఉప సర్పంచ్ తుమ్మల రమేష్, ఆలయ కమిటీ చైర్మెన్ రామ్‌రెడ్డి, డైరెక్టర్లు బాజా రమేష్,రాజిరెడ్డి, కాకి రాజయ్య, నసీరుద్దీన్, పంజా మహేందర్, మధుసూదన్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, మసుద్ అలీ, అబ్బారెడ్డి, వెంకటేష్‌గౌడ్, గుమ్ముల అజయ్, కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రోహిత్‌రావు



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మండల అధికారులు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై అవగాహన కార్యక్రమం

**హత్నూర, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** ప్రభుత్వ సంక్షేమాలను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ ఫర్వీన్‌షేక్ అన్నారు. గురువారం ముచ్చర్ల గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ పథకం కింద గ్రామానికి 95 ఇళ్లు మంజూరయ్యాయని, వాటిని సకాలంలో పనులు ప్రారంభించి పూర్తిచేసుకోవాలని సూచించారు. గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి మూడు నెలలు అవుతున్నప్పటికీ 10 శాతం పనులు ఇంకా ప్రారంభం కాలేదు. మంజూరైన ఇండ్లను గ్రౌండ్లింగ్ చేయడానికి తహసిల్దార్ పర్విన్ షేక్ ఎంపీడీవో శంకర్ ఎంపీవో యూసుఫ్ డిప్యూటీ తహసీల్దార్ దావూద్, తదితర అధికారులు గ్రామంలో గ్రామస్తులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించాలని అవసరమైన ఇసుకను ఉచితంగా అందిస్తామని, గ్రామ సమైక్య నుండి కొంత మేరకు రుణాన్ని అందిస్తామని వారికి వివరించారు. అందులో కొంతమంది ఇండ్లు కట్టుకోవడానికి ముందుకురాక మరి కొంత మంది తమకు ఆర్థిక స్తోమత లేనందున కట్టుకోలేమని అధికారుల ముందే చెప్పేశారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి దినేష్, మాజీ ఎంపీటీసీ కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నాగూర్ పాఠశాలను తనిఖీ చేసిన అధికారులు



నాగూర్ పాఠశాలను తనిఖీ చేస్తున్న అధికారులు

**కంగ్టి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగూర్ (కె)లోని ఎంపిపిఎస్ పాఠశాలను గురువారం మండల విద్యాధికారి రహిమోద్దిన్, మండల అభివృద్ధి అదికారి సత్తయ్యలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను, తరగతి గదులను, వంట గదిని పరిశీలించారు. విద్యార్థులకు మెనూప్రకారం మధ్యాహ్నం భోజనం అందించాలని సూచించారు. మధ్యాహ్న వంట రుచిని అధికారులు చేశారు. విద్యార్థులు రాస్తున్న వార్షిక పరీక్షలను అధికారులు పరిశీలించారు. అధికారులు పాఠశాలను సందర్శించిన సందర్భంగా నలుగురు ఉపాధ్యాయులకు బదులు ఇద్దరు ఉపాధ్యాయులు, 66మంది విద్యార్థులకు బదులు 40 మంది విద్యార్థులు పాఠశాలలో విద్యను అందుకుంటున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు ప్రశాంత్, విద్యార్థులు ఉన్నారు.

## ఏటిలింగంపల్లిలో సామాజిక చైతన్య కార్యక్రమం



ఏటిగడ్డ లింగంపల్లిలో సామాజిక చైతన్యం నిర్వహిస్తున్న దృశ్యం

**చౌటకూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో కలవివక్ష, అంటరానితనం రూపు మాపేందుకు పోరాటాలు నిర్వహించాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిమేల మాణిక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎటిగడ్డ లింగంపల్లిలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో సామాజిక చైతన్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపులే ఏప్రిల్ 11న, ప్రపంచ మేధావి అంబద్కేర్ ఏప్రిల్ 14న జయంతి వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పలు గ్రామాల్లో నేటికి కుల వివక్ష కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు బి రాజు, ఎం శివకుమార్, జిల్లా కమిటి సభ్యులు గంగారాం, సిఐటియు నాయకులు ఏ సురేష్, శ్రీహరి, సదానందం, పోచయ్య పాల్గొన్నారు.

## నాలాల పరిశుభ్రతను పరిశీలించిన కార్పొరేటర్



నాలాల పరిశుభ్రత పనులకు శ్రీకారం చుడుతున్న పుష్పనేగేష్

**రామచంద్రాపురం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జున్‌నగర్ కాలనీలో నాలాల్లో పేరుకుపోయి చెత్త, చెదారాన్ని మంజూరైన 40లక్షల రూపాయలతో లింగంపల్లి కనుకుంటా నుంచి సాయి జ్యోతినగర్ కాలనీ ఉస్సే బావి వరకు ఉన్న నాలాలో డిసిల్టింగ్ (నాల పూడిక తీత) పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ డీఈ నరేందర్ కాలనీవాసులతో కలిసి కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పనులకు భూమి పూజలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ ఎండాకలంలో చెత్తా చెదారం ఎక్కువ ఉంటుందని, దీంతో నాలాలో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తుందని, ఫలితంగా ప్రజలు పరేషాన్ అవుతారన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని, వర్షాకాలంలో ప్రజలు అనారోగ్యాల బారినపడకుండా ఉండేందుకు పనులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బాల్‌రెడ్డి, సత్యనారాయణ, అరుణ్ సింగ్, క్రిష్ణరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీను, కృష్ణారెడ్డి, బలరాం, రాములు, బసవరాజ్, బాగయ్య, రాజేశం, బాలు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**నిజాంపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** నిజాంపేట మండలం రాంపూర్ గ్రామానికి చెందిన స్వామిగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఇట్టి విషయాన్ని లీలా గ్రూప్ చైర్మెన్ డాక్టర్ మోహన్ నాయక్‌కి తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి మృతుడి ఇంటికి వెళ్లి, కుటుంబాన్ని పరామర్శించి 25 కేజీల బియ్యం, 5వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి ఆ కుటుంబానికి తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ మేరకు గ్రామ పెద్దలు లీల గ్రూప్ చైర్మెన్ మోహన్‌నాయక్‌ని ఉద్దేశించి మాట్లాడుతూ అతను చేస్తున్నటువంటి దైవ సహాయం చాలా గొప్పదని ఆ కుటుంబానికి ఎంతో మేలు చేకూరుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెల్ల లక్ష్మణ్‌గౌడ్, రుద్రారం బొమ్మగౌడ్, యాడారం యాదగౌడ్, ఏళ్ల బుచ్చయ్య, సుమంత్ మరియు లీల గ్రూప్ సభ్యులు రాజు నాయక్, మహేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.